జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 112 విశాఖపట్నం | శుక్రవారం 15 డిసెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00



**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315




# మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

## వీళ్లకి అభివృద్ధి పట్టదు.. ఒకటే ఏడుపు

- విశాఖకు రాజధానిపై ఏడుపు.. బిల్డింగ్ కడితే ఏడుపు
- పెన్షన్లు ఇస్తే ఏడుపు .. ప్రజలపై మనసు లేదు
- బాబుకు పొత్తులు, ఎత్తులు.. జిత్తులు, కుయుక్తులే గుర్తుకు వస్తాయి
- సొంత నియోజకవర్గం కుప్పం.. ప్రజల ఇబ్బందులు పట్టించుకోడు
- ఇక దత్తపుత్రుడంటే ప్యాకేజీ స్టార్, మ్యారేజీ స్టార్



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై టీడీపీ, జనసేన నాయకులు ఏడుస్తున్నారు.. ప్యాకేజీ, మ్యారేజ్ స్టార్ పార్టీకి తెలంగాణలో డిపాజిట్ కూడా దక్కలేదు
-ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

**ఉద్దానంలో కిడ్నీ వ్యాధి సమస్య ఇప్పుడప్పుడే వచ్చింది కాదు.. కొన్ని దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు నిరోధించే చర్యలు చేపట్టలేదని ఏపీ సీఎం జగన్ ప్రశ్నించారు. మాజీ సీఎం చంద్రబాబుకు మనసు లేదని, మమకారం లేదని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని గురువారం సీఎం జగన్ ప్రారంభించారు. అనంతరం ఇండస్ట్రియల్ పార్కు, బాలుర వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అక్కడ కిడ్నీ వ్యాధిగ్రస్తులు, బాధితులను పరామర్శించారు. అనంతరం పలాస రైల్వే మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు.**

(మిగతా 2లో..)

**మహిళలకు కోట్లాది రూపాయల సంక్షేమం..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఏకంగా రెండున్నర రెండున్నర లక్షల కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల కింద ఎటువంటి లంచం ఎవరికి ఇవ్వకుండా మహిళల ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏడుస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఇంకా మూడు నెలలు మాత్రమే ప్రజలు వీటిని భరించాలని, వచ్చే ఎన్నికల్లో ఇటువంటి నాల్ లోకల్ నాయకులను, పేదల వ్యతిరేకులను తిప్పి కొట్టాలని, ఇలాంటి నాయకులు మన వైపు కన్నెత్తి చూడకుండా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెప్పాలని జగన్ మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ సభలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం , మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బూడి ముత్యాల నాయుడు, సీదిరి అప్పలరాజు శాసనసభ్యులు, ధర్మానకృష్ణదాసు , జిల్లా కలెక్టర్ శ్రీకేష్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి కృష్ణ బాబుపాల్గొన్నారు.

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రజా అంకిత సభను విజయవంతం చెయ్యండి

## డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా, బీసీ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న సంకల్పంతో,అన్ని కులాల వారికి సమన్యాయం చేయు సంకల్పంతో ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఈ నెల 30 న హ్యాపీ రిసార్ట్స్ ,తాడేపల్లిలో తలపెట్టిన సభలో పార్టీని ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు ఆల్ తెలుగు ప్రజా పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రింట్ మీడియా ,ఎలక్ట్రానిక్ మీడియా వారిని ఆహ్వానించారు,అదేవిధంగా యూట్యూబ్ ఓనర్స్ కి మాస్టర్ కి టీవీ లైవ్ లింకు ను ఇవ్వటం జరుగుతుందని,ఆ లింకు ద్వారా ప్రోగ్రామ్ని లైవ్ చూపించవలసిందిగా మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆల్ తెలుగు ప్రజా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజన వాదులు పాల్గొనాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చర్చించే అంశాలు వివరించారు.

బీసీ ముఖ్యమంత్రి – ప్రతి కుటుంబాన్నీ లక్షాధికారులు చేయటం – అవినీతి రహిత పాలన ఆశయాలు

1. బీసీలను సీఎం చేయడం.:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కి సాధించడమే మా వినాదం. అధిక జనాభా ఉన్న బీసీనిసీఎం చేయాలనేది లక్ష్యం. 2. 50% రిప్రజెంటేషన్ మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్) కల్పించడమే మా ధ్యేయం.

3. కుల రహిత సమాజం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకు కులాంతర వివాహం చేసుకున్నవారి పిల్లలకు మరియు కులం వద్దు అనే వారికి సమతా కులం అని నమోదు చేయడం. 4. ఎస్సీలకు మత స్వేచ్ఛ కల్పించడం: 5. ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు డా.బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయడం. 6. ఐదు లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉండాలని సమర్థిస్తుంది. 7. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించడం. 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్.ఎస్.ఎస్.ఓ) వారు కులాల జనాభా నిష్పత్తి. బీ.సీ41%, ఎ.స్సీ 20%, ఎ.స్టీ 9%, ఓ.సి 30%. అన్ని కులాలను ఏ.బి.సి.డి లు గా విభజించడం. ఓ.సి లో ఉన్న కాపులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తుంది. కుల జనగణన జరిపించి, ప్రతి ఐదుసం.రాలకు ఒకసారి రిజర్వేషన్స్ ని జనాభా ప్రాతిపదికన తీసుకుంటుంది. 8. మండల కమిషన్ రిపోర్ట్స్, సచార్ కమిటీ రికమండేషన్స్, అన్ని కులాలకు సంభందించిన కమీటీలరికమండేషన్స్ ను ఆచరించడం. 9. పేదలు పోలీసుస్టేషన్ కి వెళ్లకుండా వారికీ న్యాయ పరమైన సహకారాన్ని అందిస్తుంది. 10. ప్రజల ఆర్థిక, ఆరోగ్యమును దృష్టిలో పెట్టుకొని మద్యపానాన్ని అంచెలంచెలుగా నిర్మూలించి ఆ స్థానంలో వీరా ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాల గురించి ఆల్ తెలుగు ప్రజా పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు.

# వార్ కంటిన్యూస్

- ఇప్పడప్పుడే ఆగేటట్టు లేదు
- హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంపై ఆందోళన
- గాజాలో పరిస్థితులు దారుణం
- ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ ఆవేదన
- ట్రీట్‌మెంట్ కూడా చేయనీయడం లేదు
- అంబులెన్స్, మెడికల్ ట్రక్కులపై కాల్పులు
- అక్టోబర్ 7న మొదలైన వార్
- గాజా స్ట్రిప్‌లో 5వేల మంది..
- ఇజ్రాయెల్‌లో 1400 మంది మృతి

హమాస్ఇజ్రాయెల్ యుద్ధం ఇంకా కొనసాగుతోంది. రెండునెలలుపైగా జరుగుతున్న ఈ యుద్ధం ఇప్పుడే ముగిసేలా లేదు. అయితే.. గాజాలో పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న తనిఖీలతో యుద్ధంలో గాయపడ్డ రోగికి సకాలంలో చికిత్స అందకపోవడంతో మృతి చెందాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆరోపించారు. ఆరోగ్య కార్యకర్తలను నిర్బంధించడంతో పాటు సహాయక ట్రక్కులపై దాడి చేస్తూ గాజాలో ఆరోగ్య, రెస్క్యూ మిషన్లకు ఇజ్రాయెల్ అంతరాయం కలిగించిందన్నారు. వీటితో ఆ రోగిని మృతి చెందాడన్నారు. అల్అహ్లి హాస్పిటల్ నుంచి శనివారం గాజాలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మిషన్‌కు తమకు సమాచారం వచ్చిందని, ఆరోగ్య కార్యకర్తలు చాలాకాలం పాటు నిర్బంధించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంబులెన్స్, వైద్య సామగ్రి ట్రక్కుపై కాల్పులు ఇలాంటి చర్యలు రోగుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తాయన్నారు. పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీకి చెందిన కొందరు ఉద్యోగులను ఉత్తర గాజాకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో కూడా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. వైద్య సామగ్రి, అంబులెన్స్‌తో కూడిన సహాయక ట్రక్‌పై కాల్పులు జరిగినట్లు చెప్పారు. రోగులను, రెడ్ క్రెసెంట్ ఉద్యోగులను అంబులెన్స్ నుంచి బయటకు రప్పించి చాలా గంటల పాటు విచారించారన్నారు. చాలా గంటలు విచారించడంతో మార్గమధ్యంలో ఓ పేషెంట్ చనిపోయాడన్నారు. ఇదిలా ఉండగా.. అక్టోబర్ 7న మొదలైన యుద్ధంలో ఆరువేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతున్నది. ఇప్పటి వరకు గాజా స్ట్రిప్‌లో 5వేల మంది, ఇజ్రాయెల్‌లో 1400 మంది ప్రాణాలు కోల్పోయారు.







# మార్చిలోనే టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు..

అమరావతి : ఇంటర్, పదవ తరగతి పరీక్షలు మార్చి నెలలో నిర్వహించనున్నట్లు ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సాధారణ ఎన్నికల షెడ్యూల్ వల్ల పరీక్షలకు ఇబ్బంది లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను అవసరమైతే భవిష్యత్‌లో విడుదల చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16 లక్షల మంది విద్యార్థులు ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని మంత్రి చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు 6 లక్షల మంది, రెండేళ్ల ఇంటర్మీడియట్ విద్యార్థులు 10 లక్షల మందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. మార్చి 1 నుంచి మార్చి 15 వరకు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల తేదీలను విద్యా శాఖ ఖరారు చేసింది ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఒక రోజు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఉంటే.. రెండో రోజు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్ష నిర్వహించేలా షెడ్యూల్ ఖరారైంది. పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. మార్చి 18 నుంచి మార్చి 31 వరకు 12 రోజుల పాటు పరీక్షల షెడ్యూల్ ఖరారైంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA MACS | PAY BACK TO SOCIETY SNEHA CLUB | 23

డిసెంబర్ 6న బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం

మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.

ఈ సువర్ణావకాశం డిసెంబర్ 31 వరకు డిపాజిట్ చేసిన వారికి మాత్రమే

ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604

ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## నేడు భారత్ మండపంలో 68వ జాతీయ రైల్వే అవార్డులు ప్రధానం చేయనున్న కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్..

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): దేశవ్యాప్తంగా రైల్వే లలో అత్యుత్తమ సేవలు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన 100 మంది రైల్వే ఉద్యోగులకు నేడు భారత్ మండపంలో జాతీయ రైల్వే అవార్డులను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రధానం చేయనున్నారు. జోనల్ రైల్వేలు, ఉత్పత్తి యూనిట్లు,పి ఎస్ యు ల కోసం ఉత్తమ పనితీరు కనబరిచిన రైల్వేకు, రైల్వే ఉద్యోగులకు అవార్డులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో 68వ రైల్వే వారపు సెంట్రల్ ఫంక్షన్ అతి విశిష్ట రైలు సేవా పురస్కార్-2023 తో పాటు,మొత్తంగా, వివిధ జోనల్ రైల్వేలు, ప్రొడక్షన్ యూనిట్లు, రైల్వే నుండి 100 మంది రైల్వే ఉద్యోగులు దేశవ్యాప్తంగా ఉన్న పి ఎస్ యు లకు 21 షీల్డ్‌లతో పాటు అత్యుత్తమ సేవలకు అవార్డులు అందజేయబడతాయి. ప్రతి సంవత్సరం, రైల్వే వారోత్సవాలను ఏప్రిల్ 10 నుండి 16 వరకు జరుపుకునే క్రమంలో భాగంగా ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు,ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో పాటు రైల్వే,బొగ్గు,గనుల శాఖ సహాయ మంత్రి రావుసాహెబ్ పాటిల్ దాన్వే, రైల్వేలు, జౌళి శాఖ రాష్ట్ర మంత్రి, శ్రీమతి. దర్శన జర్దోష్ గౌరవ అతిథిగా,పలు రైల్వేల ఛైర్మన్, సీఈఓ మరియు రైల్వే బోర్డు సభ్యులు, జనరల్ అన్ని జోనల్ రైల్వేల మేనేజర్‌లు మరియు రైల్వే మరియు రైల్వేస్ యొక్క పి ఎస్ యు ల ఉత్పత్తి యూనిట్ల అధిపతులు పాల్గొంటారు.

### అదనపు లోడు వినియోగంతో 5.40 లక్షల పెనాల్టీ



నూజివీడు, డిసెంబర్ 14, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం మీర్జాపురం సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 145 సర్వీసులకు గాను అదనపు లోడు వినియోగంతో 5.40 లక్షల రూపాయలు పెనాల్టీగా వేసినట్లు ఏపీ సిపిడిసిఎల్ విజిలెన్స్ ఈ ఈ కె వేంకటేశ్వర్లు, నూజివీడు ఏపీ సీపీడీసీఎల్ ఈ ఈ ఏ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మీర్జాపురం సబ్ స్టేషన్లో ఈ ఈ సత్యనారాయణ గురువారం విలేకరులతో మాట్లాడుతూ విజిలెన్స్ వార్షిక తనిఖీలలో భాగంగా 43 బృందాలుగా ఏర్పడి గృహ, వాణిజ్య, వివిధ రకాలైన ఎలక్ట్రికల్ సర్వీసులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమ అధికారులు 43 బృందాలుగా ఏర్పడి 2762 గృహ వినియోగ సర్వీసులు, 189 వాణిజ్య సముదాయాలకు చెందిన సర్వీసులను తనిఖీ చేసినట్లు చెప్పారు. వీటిలో 145 సర్వీసులకు అదనపు లోడుగా 261 కిలో వాట్స్ వినియోగించినట్లు తమ తనిఖీలలో వెల్లడయ్యిందన్నారు. ఇందుకుగాను 5.40 లక్షల రూపాయలను పెనాల్టీ రూపంలో, అక్రమ కేటగిరీలో వినియోగిస్తున్న ఐదు సర్వీసులకు గాను 20 వేల రూపాయలను జరిమానాగా విధించడం జరిగిందన్నారు. విద్యుత్తు చౌర్యం చట్టారీత్యా నేరమని, విద్యుత్తు చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ఎప్పుడైనా విద్యుత్తు చౌర్యం జరిగినట్లు తెలిస్తే 8331020538, 9493174284 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఎలక్ట్రికల్ తీగలు తెగటం, విద్యుత్ స్తంభం విరిగిపోవడం, వరిగిపోవడం, విద్యుత్ మీటర్లు కాలిపోవడం ఇంకా అనేక విద్యుత్ సమస్యలు ఉంటే తక్షణమే సమాచారం అందించాలని తెలపాలన్నారు. సమస్యలు ఉన్నట్లయితే సమీపములోని లైన్మెన్, ఎలక్ట్రికల్ ఏఈ, విద్యుత్ సబ్స్టేషన్ లలో సమస్యలను తెలియజేయాలన్నారు. విద్యుత్ సమస్య చిన్నదిగా కనిపించినా జంతువులు లేదా మనుషుల ప్రాణాలకు హాని కలగవచ్చునని హెచ్చరించారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో నూజివీడు పట్టణ, రూరల్, తిరువూరు, విస్సన్నపేట డిఈఈ లు దుర్గారావు, పోతురాజు, రామకృష్ణ, నారాయణ, మీర్జాపురం సెక్షన్ ఏఈ కే బాబురావు, నూజివీడు డివిజన్ పరిధిలోని ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ 36 గంటల ధర్నా





గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: కనీస వేతనాలు అమలు చేయాలి పని ఒత్తిడితగ్గించాలి రాష్ట్రంలో కింద స్థాయి వరకు వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశ వర్కర్లు సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ న్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండ్చేశారు. నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని, రిటైర్మెంట్ కాలాన్ని 62 ఏళ్ళకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించిన తరువాతే రిటైర్మెంట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు వయసు వచ్చేవరకు పనిచేయించుకొని ఆశావర్కర్కు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించటం సరైంది కాదని అన్నారు. 62 సంవత్సరాల రిటైర్మెంట్ జి.ఓ వర్తింపచెయ్యాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశా 'వర్కర్ల్కు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల్ను ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్స్‌ని రోజు విలేజ్ క్లీనిక్, సచివాలయాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాలని, క్లినిక్ లు క్లీన్ చేయటం, ఓపీ వర్క్, అటెండర్ పనులు చేయించడం తో పాటు ఉదయం సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని అధికారులు వేదిస్తున్నారని విమర్శించారు. రికార్డ్స్ సొంత డబ్బులు పెట్టి కొనాలని, సంబంధం లేని ఆన్లైన్ వర్క్ లన్ని సొంత ఫోన్ ద్వారా చేయాలని వేధిస్తున్నారని, సెలవులు లేకపోవ డంతో అనారోగ్యాల పాలౌతున్నారని అన్నారు. ఆశా వర్కర్లు కు సంబంధం లేని పనులు చేయించటం ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ కనీస వేతనం చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. పనిభారాన్ని తగ్గించాలని, మొబైల్ వర్క్ శిక్షణఇవ్వాలని,రికార్డ్స్ లేదా ఆన్లైన్ ఒక పని ఒకసారి మాత్రమే చేయించాలని డిమాండ్ చేశారు. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. (ఏ కారణంతో మరణించిన), రిటైర్మెంట్ జెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, 62 సం?ల రిటైర్మెంట్ జిఓని వర్తింపచెయ్యాలని,ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, ఇళ్ళు లేని వారికి ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్స్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని, ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాలలో ఆశాలకు వెయిటేజ్ ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అంగన్ వాడీ సమస్యలను వైసిపి అధినేత పట్టించుకోరా?

**ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**

**అంగన్వాడీల సమస్యలను పట్టించుకోని వైసిపీ ప్రభుత్వం**

**రాబోయేరోజుల్లో వైసిపీ అరా చక పాలనకు చరమ గీతం పాడాలి**

**అంగన్వాడీ ల నిరసనకు టిడిపి,జనసేన పార్టీ ల మద్దతు**






బాపట్ల, డిసెంబర్ 14, ప్రజా పాలన : బాపట్ల ఐసీడిఎస్ కార్యాలయం ఎదుట, అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకుల తో కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వా లని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యంకల్పించాలనిడిమాం డ్ చేశారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను, మెయిన్ సెంట ర్లుగా మార్చాలని, వర్కర్లతో స మానంగా వేతనాలు ఇవ్వాల ని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, అంగన్వాడీ విద్య ను బలోపేతం చెయ్యాలని, పిల్లలకి యూనిఫామ్, అమ్మఒ డి అమలు చెయ్యాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో వైసిపీ అరాచక పాలనకు చరమ గీతం పాడాలన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివన్నారాయణ మాట్లాడుతూ, సర్వీ సులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచెయ్యాలన్నారు. హత్యకి గురైన హనుమాయమ్మ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మినీ అం గన్వాడీ కార్యకర్తలతో ప్రభు త్వం వెట్టి చాకిరీ చేయిస్తు న్నప్పటికీ, ఆయాకు ఇచ్చే జీతవే ఇస్తుండటం దారుణ మన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటివి అమలుచేయాలని, నాలుగే ళ్లుగా అంగన్వాడీ ఉద్యోగులు కోరుతున్నా, జగన్ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. పాల బకాయిలు కోట్లలో ఉన్నా యని, కనీసం టీఏ బిల్లులు కూడా ఇవ్వడంలేదని, ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు రా వాల్సి ఉ న్నా, పట్టించుకోవడం లేదని, కేంద్రాల పర్యవేక్షణ పే రుతో వివిధ కమిటీలు, రాజకీ య నాయకులు, అంగన్వాడీ సిబ్బందిని వేధిస్తూ అవమానాలకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పా ర్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

దేవుడు దయతో రెండు మంచి కార్యక్రమాలు ఈరోజు జరిగాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కష్టాలు తొలగించేందుకు గాను 700 కోట్ల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ సుజల ధార పథకానికి, దాదాపు 80 కోట్ల రూపాయలతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ఇండస్ట్రియల్ పార్కు బాలుర వసతి గృహానికి కూడా శంకుస్థాపన చేశారు అంతకుముందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అక్కడ కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్న బాధితులను కూడా ఆయన పరామర్శించి వారితో మాట్లాడారు. అనంతరం ఆయన పలాస రైల్వే మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ఆరోజు తాను ఈ ప్రాంత ప్రజల బాధలను చూసి అప్పుడే నేను చూశాను నేను ఉన్నాను అని చెప్పానని, ఆ మేరకు తాను చెప్పిన విధంగా 700 కోట్లతో సుజలధార పథకాన్ని, 85 కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని రెండు గొప్ప పనులు పూర్తిచేసుకోగలిగామని ఇది ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపించే దశగా ఈ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కనీసం ఊహల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఆలోచించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హిరమండలం రిజర్వాయర్ నుండి పైపులైను ద్వారా 700 కోట్ల రూపాయలతో ఈ సుజల ధార్ పథకాన్ని నిర్మించుకొని ఈరోజు ప్రజలకు అంకితం చేస్తున్నామని ఆయన సగర్వంగా తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక వైద్య పరికరాలతో కిడ్నీ బాధితులకు వైద్య చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. కిడ్నీ మార్పిడి అనేది ఎవరికైనా చేసే పరిస్థితి ఉంటే ఆ మార్పిడి ఈ ఆసుపత్రిలో చేసి ప్రజలకు మరింత భరోసా కల్పించే విధంగా వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు అన్నింటిని ఈ కిడ్నీ ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచి కిడ్నీ బాధితులు ఇతర ప్రాంతాలకు పరుగులు తీయకుండా ఈ ప్రాంతంలోనే చికిత్స పొందేటకు అవకాశం ఉందని చెప్పేందుకు తాను ఎంతగానో సంతోషిస్తున్నానని అన్నారు. ఈ ఆసుపత్రిలోదేవుడు దయతో రెండు మంచి కార్యక్రమాలు ఈరోజు జరిగాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు గురువారం శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కష్టాలు తొలగించేందుకు గాను 700 కోట్ల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ సుజల ధార పథకానికి దాదాపు 80 కోట్ల రూపాయల తో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఆయన ఇండస్ట్రియల్ పార్కు బాలుర వసతి గృహానికి కూడా శంకుస్థాపన చేశారు అంతకుముందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వివిధ విభాగాలను పరిశీలించారు అక్కడ కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్న బాధితులను కూడా ఆయన పరామర్శించి వారితో



మాట్లాడారుఅనంతరం ఆయన పలాస రైల్వే మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆరోజు తాను ఈ ప్రాంత ప్రజల బాధలను చూసి అప్పుడే నేను చూశాను నేను ఉన్నాను అని చెప్పానని ఆ మేరకు తాను చెప్పిన విధంగా 700 కోట్లతో సుజలధార పథకాన్ని 85 కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని రెండు గొప్ప పనులు పూర్తిచేసుకోగలిగామని ఇది ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపించే దశగా ఈ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు కనీసం ఊహల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఆలోచించలేదని ఆవేదన వ్యక్తం చేశారు హిరమండలం రిజర్వాయర్ నుండి పైపులైనంతవర 700 కోట్ల రూపాయలతో ఈ సుజల ధార్ పథకాన్ని నిర్మించుకొని ఈరోజు ప్రజలకు అంకితం చేస్తున్నామని ఆయన సగర్వంగా తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక వైద్య పరికరాలతో కిడ్నీ బాధితులకు వైద్య చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు కిడ్నీ మార్పిడి అనేది ఎవరికైనా చేసే పరిస్థితి ఉంటే ఆ మార్పిడి ఈ ఆసుపత్రిలో చేసి ప్రజలకు మరింత భరోసా కల్పించే విధంగా వైద్య సహాయం అందిస్తామని తెలిపారు అత్యాధునిక వైద్య పరికరాలు అన్నింటిని ఈ కిడ్నీ ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచి కిడ్నీ బాధితులు ఇతర ప్రాంతాలకు పరుగులు తీయకుండా ఈ ప్రాంతంలోనే చికిత్స పొందేటకు అవకాశం ఉందని చెప్పేందుకు తాను ఎంతగానో సంతోషిస్తున్నానని అన్నారు ఈ ఆసుపత్రిలో మొత్తంగా 375 మంది వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉద్దానం ప్రాంతంలోని అన్ని పీహెచ్సీలోను ఆటో ఎనలైజర్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రజలకు వైద్యం అందించేందుకు అత్యంత ప్రాధాన్యత కల్పించి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ఎన్నో కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేపట్టడం జరుగుటన్దని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. డయాలసిస్ చేయించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించి అందించడం జరిగిందని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కేవలం 376 మందికి మాత్రమే 2,500 రూపాయిల చొప్పున 76 లక్షలు మాత్రమే నాలుగు సంవత్సరాల అందించారని అన్నారు .తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగున్నరెండుగా 13వేల 146 మందికి నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ అందించడం జరుగుతోన్దని అన్నారు .ఈ కిడ్నీ రీసెర్చ్ కేంద్రంలో పనిచేసేందుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రీసెర్చ్ కేంద్రాల్లో పని చేస్తున్న వైద్య నిపుణులు ఈ కేంద్రంలో పనిచేసేందుకు గాను ఒప్పందాలు కూడా కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లాలో కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఇతర చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఈ కిడ్నీ వ్యాధి ఎందుకు వస్తుందో, దాని మూలాలను తెలుసుకొని ఇందుకు అవసరమైన అన్ని చర్యలు కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సుజలధార పథకాన్ని దశలవారీగా విస్తరించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని, పాతపట్నం నియోజకవర్గంలో 265 కోట్ల రూపాయలతో తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, జనవరి నెలలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కిడ్నీ వ్యాధి సమస్య ఈ ప్రాంతంలో ఇప్పుడెప్పుడో వచ్చింది కాదని, గన కొన్ని దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎందుకు నిరోధించే చర్యలు చేపట్టలేదని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. మీ బిడ్డగా నాకు ప్రజల బాధలు తెలుసుకునే మనసు ఉంది కాబట్టే ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు అటువంటి మనసు లేదని దానిని ప్రజలు గుర్తించాలని జగన్మోహన్ రెడ్డి కోరారు. చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేసుకోలేకపోయారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, తన సొంత నియోజకవర్గం అభివృద్ధి చేయలేని చంద్రబాబు నాయుడు ఉద్దానం ప్రాంతాన్ని, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ఏ విధంగా ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క అభివృద్ధి పని చేసుకున్నట్లుగా చెప్పుకోవడానికి ఏదీ లేదని, తాను ఇచ్చిన హామీల మీద కూడా ఆయన నిలబడలేదని అన్నారు. ఎన్నికలు వస్తే పొ త్తులు, ఎత్తులు, కుయుక్తులు పైనే ఆధారపడతాడని అన్నారు. అతనికి ఒక వ్యక్తి బలం ఉందని ఆ వ్యక్తికి మొన్న తెలంగాణలో ఎన్నికల సభలో మాట్లాడుతూ, తెలంగాణలో తాను పుట్టనందుకు బాధపడుతున్నారని చెప్పడం ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 15, డిసెంబరు 2023

# కశ్మీరియత్.. ఓ మహోజ్వల గాథ

భారతదేశ చరిత్రలో 1947 ఆగస్టు 15వ తేదీకి ఎంత ప్రాముఖ్యం ఉన్నదో 2019, ఆగస్టు 5వ తేదీకీ అంతే ప్రాముఖ్యం ఉన్నది. ఆనాడు విదేశీ శృంఖలాల నుంచి విముక్తి పొందితే, ఈనాడు రాజ్యాంగ 370 ప్రకరణం రద్దు ద్వారా భారత పార్లమెంట్ కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేసి కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలకు కేంద్రపాలిత హోదా కల్పించింది. తద్వారా భారత పార్లమెంట్ కశ్మీర్ ప్రజలను భారత జనజీవన స్రవంతిలో భాగం చేసి జాతీయ ఐక్యతను, సమగ్రతను కాపాడింది. ఈ పార్లమెంటు చట్టాన్ని వ్యతిరేకిస్తూ కశ్మీర్‌లోని ఫారూఖ్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, మెహబూబా ముఫ్తీ పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు గుప్కార్ కూటమిగా ఏర్పడి కశ్మీర్‌కు ప్రత్యేక హోదా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాయి. భారత అంతర్భాగమైన కశ్మీర్ సమస్య పరిష్కారానికి అక్కడి ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని ఉచిత సలహాలు ఇస్తున్నాయి. ప్రత్యేక హోదా రద్దువల్ల కశ్మీర్‌లో రక్తపుటేరులు పారుతాయని, దేశం విచ్ఛిన్నమౌతుందని కూడా వీరు దురాశతో రెచ్చగొట్టాలని చూసి భంగపడ్డారు. కశ్మీరియత్ అనేది కశ్మీర్ ప్రత్యేక సంస్కృతీ అనీ అందువల్ల కశ్మీర్ ప్రత్యేక ప్రతిపతి కొనసాగాలని ఈ జాతీయ పార్టీలతో పాటుగా భారత దేశం నుంచి సంపూర్ణ ఆజాదీ (విముక్తి) పొందాలని ఉగ్రదాదులకు తెగబడే జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ తదితర తీవ్రవాద సంస్థలు పార్లమెంట్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కశ్మీరియత్ లేదా కశ్మీర్ ప్రత్యేక సంస్కృతినీ కశ్మీర్ చరిత్ర అధ్యయనం ద్వారా తెలుసుకుందాం. నాగ తెగల ప్రజలు మొదటగా కశ్మీర్‌లో స్థిరపడ్డారని, కశ్మీర్ చరిత్ర గురించి క్రీస్తుశకం 6వ శతాబ్దంలో రాసిన ప్రాచీన గ్రంథం నాగమత పురాణం వివరిస్తున్నది. ప్రాచీన కశ్మీర్ మూలాధారాలను ఈ గ్రంథం ఎంతగా వివరిస్తున్నదంటే, ఇందులో పేర్కొన్న యాభైకి పైగా దేవాలయాలు, క్షేత్రాలు ఇప్పటికీ కశ్మీర్‌లో ప్రసిద్ధమే! మధ్యయుగాల నాటి భారత చరిత్రను యథాతథంగా వాస్తవిక దృక్పథంతో రాసిన ప్రముఖ సంస్కృత కవి, చరిత్రకారుడు కల్హణుడు కశ్మీర్ ప్రాచీన చరిత్రను మహాభారత కాలం నుంచి తన సమకాలీన (క్రీస్తు శకం 1149 వరకు) రాజవంశాల వరకు సమగ్రంగా 'రాజతరంగిణి' గ్రంథం ద్వారా అందించాడు. కల్హణుడు తాను అనుసరించిన శాస్త్రీయ చారిత్రక రచనా పద్ధతిని సొంత మాటల్లోనే ఇలా వివరించాడు. 'గతకాలపు ఘటనలను పక్షపాతరహితంగా, ఎలాంటి వివక్షలేకుండా న్యాయాధీశునిలా నమోదు చేసే వ్యక్తి మాత్రమే ప్రశంసకు అర్హుడు (1వ తారంగం: 7వ శ్లోకం).' కల్హణుడు అంతకుపూర్వం ప్రాచీన కశ్మీర్ చరిత్ర రాసిన సువ్రతుని గ్రంథాలను, నీల ఋషి రాసిన నీలమత పురాణాన్నీ, అట్లాగే క్రీస్తుశకం 990లో జన్మించిన క్షేమేంద్రుని లోక ప్రకాశ, చారుచర్య, బోధిసత్వ ధమ్మా, కల్పలత తదితర గ్రంథాలను అధ్యయనం చేసి ఆయా గ్రంథాల్లోని దోషాలను పరిహరించి రాజతరంగిణి రాశానని చెప్పాడు (1వ తారంగం: 9 నుంచి 14వ శ్లోకాలు). అంతేకాకుండా తాను కశ్మీర్ చరిత్రకు సంబంధించిన గతకాలపు రాజ శాసనాలు, రాజ దానపత్రాలు, శాసన దస్తావేజులను కూలంకషంగా పరిశీలించి నిర్ధారించుకున్న తర్వాతే రాజతరంగిణి రాశానని కూడా స్పష్టం చేశాడు. కల్హణుడు భారతదేశాన్ని ఆర్యావర్తమని పేర్కొంటూ ఉత్తరాన హిమాలయాల నుంచి దక్షిణాన వింధ్య పర్వతాల వరకు విస్తరించిన దేశమని వ ర్ణించాడు (5వ తారంగం: 152వ శ్లోకం). భారతదేశాన్ని ఆర్యుల భూమి అని (1వ తారంగం: 34వ శ్లోకం)చెప్తూనే ఆర్యులంటే జాతిగా కాకుండా శిష్టులుగా పరిగణించారు (3వ తారంగం: 310వ శ్లోకం). నాగ తెగ ప్రజలు వితస్తా (జీలం) నదీ తీరంలో సర్పరాజు నీలుని పేరున నీలకుంద తీర్థాన్ని నిర్మించారని చెప్పాడు. మహాభారత యుద్ధం తర్వాత కశ్మీర్‌ను పాలించిన 37 మంది రాజులను ప్రస్తావించి, ఆ తర్వాత వచ్చిన 38వ రాజు ఖగేంద్రుడు నాగరాజ వంశాన్ని అంతం చేశాడని రాశాడు (1వ తారంగం: 89వ శ్లోకం). మహాభారత యుద్ధంలో విజయం తర్వాత ధర్మరాజు పట్టాభిషేకం జరిగినప్పటి ఖగోళ సంబధమైన ఘటనను ప్రస్తావిస్తూ శక సంవత్సరానికి పూర్వం 2026 సంవత్సరంలో సప్తర్షి మండలం మాఘ నక్షత్ర రాశిలో ప్రవేశించినపుడు ధర్మరాజు పట్టాభిషేకం జరిగిందని కల్హణుడు లెక్కతేల్చాడు. (1వ తారంగం: 56వ శ్లోకం). సప్తర్షులలో ఒకరైన కశ్యప మహర్షి పేరుతో కశ్మీర్ భూమి పిలవబడుతోందని కల్హణుడు స్పష్టం చేశాడు (1వ తారంగం: 191వ శ్లోకం). ఒకప్పుడు పూర్తిగా జలమయమైన ఈ ప్రాంతాన్ని పర్వతరాజు హిమవంతుని కూతురు సతీదేవి (పార్వతి) పేరుతో సతిస్తర్ అని పిలిచేవారు. దీన్ని జనావాసయోగ్యంగా చేసిన కశ్యపుని పేరుతో 'కశ్యపమార్' ఏర్పడిందని నీలమత పురాణం వివరిస్తుంది. నాగరాజు నీలుని పాలనలోని ఈ ప్రదేశంలోనే కొండ ప్రాంతాల నాగులు, మైదానం ప్రాంతాల జనులు సహజీవనం ఆరంభించారని నీలమత పురాణం చెప్తున్నది. కశ్మీర్‌లోని మధుమతి నదీతీరంలోనే శారదాదేవి(సరస్వతి) ఆలయం ఉన్నదని రాజ తరంగిణి పేర్కొన్నది (1వ తారంగం: 37వ శ్లోకం). ఇక్కడే శారదా విశ్వవిద్యాలయ పీఠం ఉండేదని చెప్తారు. కశ్మీర్‌ను శారదా దేశంగా పిలవడాన్ని బట్టి దీని ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రముఖ సంస్కృత కవి, చరిత్రకారుడు బిల్హణుడు కశ్మీర్‌ను శారదా దేశంగా కీర్తిస్తూ ప్రపంచంలో వేరెక్కడా లేని అందమైన కవిత్వం, కుంకుమ పువ్వు సౌరభం కశ్మీర్ ప్రత్యేకతలని అన్నాడు. కర్ణాటక మహారాజు విక్రమదేవుని చరిత్రను విక్రమదేవ చరిత్రగా రాయడమే గాక తన ఆత్మకథ బిలహణీయం రాశాడు. సంస్కృత భాషకు వ్యాకరణ భాష్యాన్ని అందించిన పాణిని క్రీస్తుపూర్వం 400 సం వత్సరంలో కశ్మీర్‌లో జన్మించాడని చెప్తారు. చరక సంహితను రాసిన ఆయుర్వేద పితామహుడైన చరకుడు (క్రీ.పూ.200) కశ్మీర్ ప్రాంతీయుడే. మరో ప్రముఖ కశ్మీర్ మహాకవి క్షేమేంద్రుడు దశావతార చరిత్ర, బృహత్ కథామంజరి వంటి మహాగ్రంథాలను రచించాడు. ఇతను క్రీ.శ.1028లో కశ్మీరుని పాలించిన అనంతుని సమకాలికుడు. క్రీస్తుశకం 11వ శతాబ్దంలో కావ్య ప్రకాశిక వంటి సాహిత్య గ్రంథం రాసిన ప్రముఖ అలంకార శాస్త్రవేత్త ముమ్మటుడు కూడా కశ్మీరీయుడే. కశ్మీర్‌లో బౌద్ధమత వికాసం: క్రీస్తు పూర్వం 304 నుంచి క్రీస్తుపూర్వం 232 వరకు జీవించి ఆఫ్గనిస్థాన్ నుంచి ఆంధ్ర దేశం వరకు భారతావనిని పాలించిన మౌర్య అశోకుడు శ్రీనగర్ పట్టణాన్ని నిర్మించాడని చెప్తూ బుద్ధుని బోధనలను అనుసరించి కశ్మీర్‌లో అనేక బౌద్ధ స్తూపాలను, విహారాలను కట్టించడమే కాకుండా లక్షలాది జనుల ఆవాసం కోసం శ్రీనగర్ పట్టణాన్ని నిర్మించాడని కల్హణుడు పేర్కొన్నాడు (1వ తారంగం: 104వ శ్లోకం).

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అంగన్‌వాడీలపై బెదిరింపులు మానండి

డిసెంబర్ 12 నుంచి రాష్ట్రంలోని 1,03,000 మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు నూరు శాతం 55,605 సెంటర్లలో, 257 ప్రాజెక్టులలో సమ్మె చేస్తున్నారు. ఇది ఐక్య పోరాటం. అన్ని యూనియన్లు కలసి ఐక్యంగానూ, సమరశీలంగానూ ఈ పోరాటం చేస్తున్నాయి. గత నాలుగున్నర సంవత్సరాల జగన్ మోహన్ రెడ్డి పాలనలో అంగన్‌వాడీలు ప్రత్యక్షంగా నిరవధిక సమ్మెకు దిగడం ఇదే మొదటిసారి. గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి పదే పదే అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనేక విజ్ఞప్తులు చేసింది. గత ఆరు మాసాల నుండి 2023 మార్చి 20 చలో విజయవాడ, జులై 10, 11 కోర్కెల దినం, సెప్టెంబర్‌లో మరలా చలో విజయవాడలు నిర్వహించాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా పట్టించుకోలేదు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పరుగులు తీస్తున్నది. లబ్ధిదారులకు ప్రతి నెలా 7వ తేదీలోగా పోషక పదార్థాలు పంపిణీ అవుతాయి. అనంతరం డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి 20 రోజులకు ముందే మూడు యూనియన్లూ ఐక్యంగా నోటీసు ఇచ్చాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోయింది. డిసెంబర్ 6న చర్చలకు పిలిచి ఈ నెల పౌష్టికాహారం సప్లరు చేయలేకపోయామని లబ్ధిదారుల శ్రేయస్సు దృష్ట్యా డిసెంబర్ 11వ తేదీ వరకూ వాయిదా వేయమని కోరారు. ఆ రోజే డిసెంబర్ 12 నుండి సమ్మె చేస్తామని ముందే అధికారులకు యూనియన్ నాయకత్వాలు స్పష్టం చేశాయి. డిసెంబర్ 11న చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి యూనియన్ సిఐటియు నాయకులు జి.బేబీరాణి, కె.సుబ్బరావమ్మ, ఏఐటియుసి నాయకులు లలితమ్మ, ఐఎఫ్‌టియు నాయకులు భారతితో చర్చలు జరిపారు. ప్రధానమైన వేతన పెంపు, గ్రాట్యూటీ చేయలేమని చెప్పారు. సమ్మెను విరమించమని కోరారు. దీన్ని ట్రేడ్ యూనియన్లు పూర్తిగా తిరస్కరించాయి. డిసెంబర్ 12 నుండి నిరవధిక సమ్మె సాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు సమస్యల పరిష్కారం చేతకాక అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. డిసెంబర్ 12వ తేదీన రాష్ట్ర అధికారులు సమ్మె కొనసాగిస్తే ఉద్యోగం నుండి తొలగిస్తామని చర్చల్లో బెదిరించారు. డిసెంబర్ 13న జిల్లా కలెక్టర్లు కొన్ని జిల్లాల్లో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొడుతున్నారు. జంగారెడ్డి గూడెంలో ఒకటి, మండవల్లిలో మూడు సెంటర్లకు, ఏలూరు జిల్లాలోనూ తాళాలు పగలగొట్టారు. మన్యం జిల్లాలో సాలూరులో మూడు సెంటర్లకు అధికారులు తాళాలు పగలగొట్టారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రాలను నడపాలని ఇతర శాఖలకు బాధ్యత అప్పగించారు. 'ఈ బెదిరింపులతో మన ఉద్యమం ఆగదు. రాష్ట్ర ప్రభుత్వం



బెదిరింపులు మాని తక్షణం సమస్యలు పరిష్కరించాల'ని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

**సమ్మె ఎందుకు?**

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఐసిడిఎస్ సేవలు అందుతున్నాయి. వెనకబడిన ప్రాంతాలు, మురికివాడలు, గిరిజన ప్రాంతాలకు ఈ సేవలు చాలా ముఖ్యమైనవి. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు పౌష్టికాహారం, చదువు అందిస్తున్నారు. బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. మానవ అభివృద్ధి సూచికలో ఆరోగ్య అభివృద్ధిలో వీరి పాత్ర అతి ముఖ్యం. ఇటువంటి ముఖ్య సేవలు గత 30 సంవత్సరాలకు పైగా అంగన్‌వాడీలు లక్షల మంది దేశమంతా ప్రజలకు అందిస్తున్నారు. అయినా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల జీవితాలు 'గొర్రె తోక బెత్తెడు చందం'గా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు. రాష్ట్రంలో గత పిఆర్‌సి ప్రకారం ఆఖరు గ్రేడ్ ఉద్యోగులకు నెలకు రూ. 20 వేలు బేసిక్‌గా చెల్లిస్తున్నారు. అదే జీతాన్ని అంగన్‌వాడీ హెల్పర్‌కు చెల్లించాలి. వర్కర్‌కు ఇంకా అదనంగా చెల్లించాలి. అంగన్‌వాడీలకు ఎంత తక్కువగా జీతం పెంచినా ఉన్న జీతంమీద 20 శాతం అదనంగా ఉండాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం జీతాన్ని ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం చాలా దుర్మార్గం. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కానీ జీతాలు పాతాళానికి నెట్టివేయబడుతున్నాయి. ఈ కాలంలో కరువు భత్యం 469 పాయింట్లు పెరిగాయి. విడిఏ లెక్క ప్రకారం పాయింట్‌కు రూ. 7.74 చొప్పున పెంచాలి. దీని ప్రకారం కేవలం కరువు భత్యం నెలకు రూ. 3,630 అదనంగా పెంచాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇవన్నీ చెల్లించనని మొండి వాదన చేస్తున్నది. 2022 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు అంగన్‌వాడీ కార్మికుల గురించి తీర్పునిచ్చింది. అంగన్‌వాడీలు కార్మికులా? కాదా? కార్మికులు అయితే వీరికి గ్రాట్యూటీ చెల్లించాలా? లేదా? ఈ రెండు విషయాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ఐసిడిఎస్ ఒక ప్రభుత్వ సంస్థ. ఈ సంస్థలో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు సర్వీసు కండిషన్లు ఉన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు 15 రకాల పనులు చేయాలని స్పష్టంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. వారికి చెల్లించే జీతం గౌరవ వేతనం అని పేరు పెట్టినా చట్ట ప్రకారం వేతనమే అవుతుంది. ఏ విధంగా చూసినా అంగన్‌వాడీలు కార్మికులేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయకపోవడం కోర్టు తీర్పును ధిక్కరించడమే. అంగన్‌వాడీలను కార్మికులు అని గుర్తిస్తే గ్రాట్యూటీ, పి.ఎఫ్, ఇఎస్ఐ, బోనస్, పెన్షన్ తదితర చట్టపరమైన హక్కులన్నీ అమలు చేయాలి. వీటికి ఎగనామం పెట్టడానికి కార్మికులుగా గుర్తించకుండా దొడ్డిదారిన కొన్ని సౌకర్యాలు మాత్రమే కల్పిస్తామని చర్చల్లో అధికారులు చెప్పారు. గ్రాట్యూటీ చెల్లించకుండా రిటైర్మెంట్ బెనిఫిట్‌గా వర్కర్‌కు లక్ష రూపాయలు, హెల్పర్‌కు రూ.నలభై వేలు చెల్లిస్తామంటున్నారు. అంగన్‌వాడీలకు దయాదాక్షిణ్యంగా చెల్లించనక్కర్లేదు. 30 సంవత్సరాలు సర్వీసు చేసిన వారికి ప్రస్తుత జీతం ప్రకారమే సుమారు రూ. 2 లక్షలు చెల్లించాలి. చట్టాల్ని అమలు చేయాలని, చట్టాల్ని ధిక్కరించొద్దని సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఐసిడిఎస్‌ను ప్రైవేట్‌పరం చేయడానికి పలు ప్రయత్నాలు చేసింది. స్వచ్ఛంద సంస్థలు అక్షయ పాత్ర, వేదాంత, జిందాల్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని అనేక రాష్ట్రాల్లో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం 2019-20 బడ్జెట్‌లో ఐసిడిఎస్ కేటాయింపు రూ. 25 వేల కోట్ల నుండి రూ. 15 వేల కోట్లకు తగ్గించింది. కేంద్ర ప్రాజెక్టు అయిన ఐసిడిఎస్‌లో అంగన్‌వాడీలకు ఖర్చును 80 శాతం కేంద్ర ప్రభుత్వం, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. కానీ మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా తమ ఖర్చును 60 శాతానికి తగ్గించింది. అంగన్‌వాడీలకు నేటికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న జీతం నెలకు రూ. 2,700 మాత్రమే. బిజెపి అంగన్‌వాడీలకు వ్యతిరేకమైన తప్పుడు విధానాలను పాటిస్తున్నది. కార్పొరేట్ల కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భజన చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలు బ్యాంకుల నుండి తీసుకుని చెల్లించని రూ.15.2 లక్షల కోట్ల రుణాన్ని మాఫీ చేయగలిగింది. ఇందులో ఒక్క శాతం ఐసిడిఎస్ సంస్థకు కేంద్ర ప్రభుత్వం చెల్లించినా కార్మికుల జీతాలు రెట్టింపు చేయొచ్చు. అంగన్‌వాడీ కేంద్రాలను అద్భుతంగా నడపవచ్చు. రాష్ట్రంలోని గంగవరం పోర్టును జగన్ ప్రభుత్వం అదానీకి అప్పగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్‌వాడీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. లేకుంటే ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుంది. మొత్తం కార్మికుల్లో 90 శాతం అంగన్‌వాడీ కార్మికులు సిఐటియు సంఘంలో సభ్యులుగా ఉన్నారు. వీరికి రాష్ట్ర సిఐటియు సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

# త్యాగధనుడు, ఉపాధ్యాయ ఉద్యమ నేత పి.వి.సుబ్బరాజు



ఉపాధ్యాయ ఉద్యమ నేత పి.వి. సుబ్బరాజు 1917 మార్చి 19న పశ్చిమ గోదావరి జిల్లా జిన్నూరు గ్రామంలో జన్మించారు. స్వాతంత్రోద్యమ కాలంలో ఎంతో చైతన్యం కలిగిన గ్రామం అది. అక్కడే ఎలిమెంటరీ స్కూల్, పాలకొల్లు మున్సిపల్ హైస్కూల్లో విద్యాభ్యాసం చేశారు. విద్యార్థి దశలోనే కాంగ్రెసులో చేరి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. అప్పుడే దేశంలో ప్రవేశిస్తున్న సోషలిస్ట్ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. తర్వాత కాంగ్రెసు సోషలిస్ట్ పార్టీలో చేరారు. పాలకొల్లులో విద్యార్థిగా ఉన్నప్పుడే అప్పటి ప్రముఖ కాంగ్రెసు నాయకుడు ఉద్దరాజు రామం మరియు భీమవరం సభలో కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్యతో పరిచయం అయ్యింది. ఉపాధ్యాయుడుగా ఉంటే తన భావాలను మరింత వ్యాప్తి చేయవచ్చుననే భావనతో టీచర్ ట్రైనింగ్‌లో చేరి ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. కమ్యూనిస్టు పార్టీలో ఎన్ని విభేదాలు, చీలికలు వచ్చినా తొలినాళ్ళలో పరిచయమైన సుందరయ్య, రామం గారి బాటలోనే చివరి వరకు నిలబడ్డారు. ఒకవైపు ఉపాధ్యాయుడుగా పని చేస్తూ స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అదే క్రమంలో 1942 తణుకు సమావేశంలో ఉద్దరాజు రామం, పరకాల పట్టాభిరామారావు, భూపతిరాజు లక్ష్మీనరసరాజుతో పాటు సుబ్బరాజు గారిని అరెస్ట్ చేసి తాడేపల్లిగూడెం జైల్లో నిర్బంధించారు. సుబ్బరాజు మాస్టారు గాను కమ్యూనిస్ట్ సుబ్బరాజు గాను పేరుగాంచారు. ఆయన కమ్యూనిస్ట్ అని ఓర్వలేని కాంగ్రెస్ వారు అనేక దూర ప్రాంతాలకు బదిలీ చేయించేవారు. ఆయన మొత్తం సర్వీసులో జిన్నూరు, వాలమర్రు, రాయకుదురు, గణపవరం, వెంప, సిద్ధాంతం, వీరవాసరం, యలమంచిలి, తదితర దూర ప్రాంతాలకు బదిలీ చేయబడ్డారు. వెళ్ళిన ప్రతిచోటా ఒకవైపు ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకోవడం మరొకవైపు అభ్యుదయ భావాల బీజాలు నాటడం. ఈ రెండో విషయాన్ని సహించలేక గ్రామ పెద్దలు ఆయన్ని బదిలీ చేయించడం, విద్యార్థులు దాన్ని వ్యతిరేకించడం ప్రతి సందర్భంలోను జరిగేది. గ్రామ గ్రామాన సైకిల్ మీద తిరుగుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించారు. ఉద్యమాల్లో రాటుదేలి ఉపాధ్యాయుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సుబ్బరాజు నిరాడంబరత, నిక్కచ్చితనం, ఉద్యమ నిర్మాణ దక్షత ఆయన సొత్తు. నిద్రాణంలో వున్న పశ్చిమ గోదావరి జిల్లా టీచర్స్ గిల్డ్‌ను పునరుజ్జీవింపచేసి, జిల్లా కార్యదర్శిగా ఎన్నికై సుదీర్ఘ కాలం పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖకు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా సేవలు అందించారు. మహాసభలు నిర్వహించడంలో ఆయనది అందె వేసిన చెయ్యి. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను 1961లో ఏలూరులో, మరొకసారి తాడేపల్లిగూడెంలో జయప్రదంగా నిర్వహించారు. యాభై ఏళ్ల ప్రజా జీవితంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించారు. ధరించే దుస్తులు మొదలు జీవన శైలి వరకు కమ్యూనిస్ట్ తత్వం అడుగడుగునా కనిపించేది. సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రగతిశీల ఉద్యమాలలో భాగస్వామై కష్టాలను లెక్కచేయక, నమ్మిన ఆశయానికి కట్టుబడి జీవితాంతం అచంచలంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్యకు సుదీర్ఘ సన్నిహిత ఉద్యమ సహచరుడు. ఉద్యమ నిర్మాణం కోసం ఎన్నో అగ్ని పరీక్షల్లో చలించకుండా నిలబడిన వ్యక్తి. అధ్యయనం, అనుభవం, ఆచరణ వల్ల ఏర్పడిన కచ్చితమైన నిర్దిష్టమైన రాజకీయ విశ్వాసాలు కలిగిన వ్యక్తి సుబ్బరాజు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజా ఉద్యమాలకు అండదండలందిస్తూ క్రియాశీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా తుది శ్వాస వరకు రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితమై విశేష కృషి చేశారు సుబ్బరాజు. అన్ని ప్రాంతాల, అన్ని మేనేజ్‌మెంట్ల, అన్ని కేడర్ల సమైక్య సంఘంగా చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10న ఏర్పడిన సంస్థ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటియఫ్) ఆవిర్భావంలో కూడా సుబ్బరాజు పాలు పంచుకున్నారు. యుటియఫ్ ప్రథమ మహాసభలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు నిర్వర్తించారు. వెంటనే విజయవాడకు మకాం మార్చి ఆఫీసు కార్యదర్శిగా చాలా సంవత్సరాలు పని చేశారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికకు సంపాదకవర్గ సభ్యునిగా కొంత కాలం పని చేశారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. ఆర్థికంగా, ఆరోగ్య పరంగా అనేక కుటుంబ సమస్యలు ఎదుర్కొన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ఆశయ సాధన, ఉద్యమాల్లో ఏనాడూ వెనకడుగు వెయ్యలేదు.

# ఏపీలో క్యాస్ట్ అండ్ క్యాష్ పాలిటిక్స్!

విజయవాడ, డిసెంబర్ 14,: ఆంధ్రప్రదేశ్ అంటేనే క్యాస్ట్ అండ్ క్యాష్ పాలిటిక్స్. ఇందులో ఎలాంటి విభేదాలకు తావులేదు. ఎవరు అవునన్నా కాదన్నా ఈ నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాల్సిందే. కులం లేనిదే.. ఓట్లు పడవు. కాసులు లేనిదే ఓట్లు రాలవు. ఇదీ ఏపీ పాలిటిక్స్ లో ప్రధాన సిద్ధాంతం. అందుకు అనుగుణంగానే రాజకీయ పార్టీలు కూడా అభ్యర్థులను నిర్ణయిస్తుంటాయి. కాసులు, కులం బలం ఉన్న నేత వైపే ఎక్కువగా మొగ్గు చూపుతుంటాయి. ఆయన కులానికి ఎంత బలం ఉందీ? ఆయన ఎంత ఖర్చు చేయగలడన్న లెక్కలే టిక్కెట్లు తెచ్చి పెడతాయి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాలకు మాత్రం కొంత మినహాయింపు ఇచ్చే పార్టీలు జనరల్ కేటగిరీలో ఎంపిక చేసే అభ్యర్థులను ఈ విధంగానే బరిలోకి దింపుతుంటాయి. వారయితేనే గెలుపు కోసం తాము పెద్దగా కష్టపడక్కరలేదన్న భావన కారణంగానే ఈ రకమైన ఎంపిక కొన్నాళ్లుగా.. కాదు.. కాదు.. కొన్నేళ్లుగా జరుగుతూనే ఉంది. ప్రజల్లో బలం ఉన్నా... ఇక అవుట్ డేటె?డ్ నేతలను అస్సలు పట్టించుకునే పరిస్థితి ఉంటుందా? లేదా? అన్నది కూడా కొంత ఆలోచించాల్సినఅంశమే. ప్రజాబలం ఉన్న నేతలను కూడా ఈ తరం రాజకీయాల్లో నెట్టుకురావడం కష్టంగానే చెప్పాలి. దశాబ్దం కాలం నాటి రాజకీయం వేరు. నేటి పాలిటిక్స్ వేరు. అన్ని రకాలుగా ఆరితేరి ఉండాలి. ప్రజల్లో బలం ఉన్నా.. నీతి నిజాయితీలంటూ నిగ్గుతీసుకుని కూర్చుని ఉన్నా ఫలితం లేదు. పార్టీ అగ్రనాయకత్వం పెద్దగా వారిని పట్టించుకోరు. అందుకే చాలా మంది నేతలు ఇప్పటికే రాజకీయాలకు దూరమయిపోయారు. తాము ఈ నాటి రాజకీయాలు చేయలేమని కొందరు చేతులెత్తేయగా, మరికొందరు మాత్రం అవకాశం తమ ఇంటి తలుపు తడితే చూద్దాంలే అనుకుని వెయిట్ చేసే వాళ్లు మరికొందరు. చివరి నిమిషం వరకూ... అలాంటి రెండో రకానికి చెందిన నేతే కొణతాల రామకృష్ణ. ఎలాంటి అవినీతి మచ్చ లేదు. కుల బలం పుష్కలంగా ఉంది. అదే ఆయనకు ప్లస్ పాయింట్. మరోవైపు ఆర్థికంగా పెద్దగా ఇబ్బంది లేకపోయినా ప్రత్యర్థితో పోటీ పడి ఎన్నికల్లో ఖర్చు చేయలేని పరిస్థితి కొణతాల రామకృష్ణకు ఉందంటారు. అది ఆయనకు డిజట్వాంజీ. ఒక్క నిర్ణయంతో ఆయన రాజకీయ జీవితం మారిపోయింది. ప్రతిసారీ ఎన్నికలు సమీపించిన సమయంలో ఆయన పేరు బాగా వినపడుతుంది. పార్టీలన్నీ ఆయన వైపు చూస్తాయి. కానీ ఆయనకు టిక్కెట్ దక్కుతుందా? లేదా? అన్నది చివరి వరకూ వేచి చూడాల్సిన పరిస్థితి. కొణతాల రామకృష్ణ ఆషామాషీ నేతకాదు. మూడు సార్లు పార్లమెంటు సభ్యుడిగా, ఒకసారి మంత్రిగా పనిచేసి ప్రజల్లో పేరున్న నేత. కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వచ్చిన కొణతాల కొంత కాలం బాగానే ఉన్నా తర్వాత ఎందుకో విభేదించి బయటకు వచ్చారు. అప్పటి నుంచి ఆయన పొలిటికల్ రేస్ లో మాత్రం పరుగులు తీయలేకపోతున్నారు. పదేళ్ల నుంచి... వైసీపీ నుంచి బయటకు వచ్చిన కొణతాల రామకృష్ణ పదేళ్ల నుంచి పదవులు లేకుండా ఖాళీగానే ఉంటున్నారు. త్వరలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

ఈ ప్రచారం ఇప్పుడే కాదు. 2019 ఎన్నికల సమయంలోనూ జరిగింది. కానీ కొణతాలకు ఆ ఛాన్స్ పార్టీ ఇవ్వలేదా? తానే తీసుకోలేదా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరకకపోయినా ఆయన మాత్రం టీడీపీలో చేరలేదు. ఉత్తరాంధ్ర సమస్యలపై కొద్దికాలం గళం వినిపించిన కొణతాల రామకృష్ణ గత కొంతకాలంగా మౌనంగా ఉంటున్నారు. ఆయనను పార్టీలో చేర్చుకుంటే గవర సామాజికవర్గం ఓట్లు గంపగుత్తగా వచ్చి ఎదతాయన్నది పార్టీ నేతల విశ్లేషణలు. కానీ అది ఒకప్పుడు. ఇప్పుడు అదే సామాజికవర్గానికి చెందిన అనేక మంది నేతలు రాజకీయంగా ఎదిగి రావడంతో కొణతాలను టీడీపీ కూడా గత ఎన్నికల్లో లైట్ గా తీసుకుందంటారు. అయితే మరోసారి ఆయన టీడీపీలో చేరతారన్నవార్తలు గుప్పుమంటున్నాయి. రెండున్నర దశాబ్దాల రాజకీయ జీవితం సాఫీగా సాగినా ఆ తర్వాత మాత్రం కొణతాల పాలిటిక్స్ పెద్దగా ఫలించలేదు. అయితే ఈసారి తెలుగుదేశం పార్టీకి పార్లమెంటు సభ్యుల కొరత ఉంది. దీంతో కొణతాలకు మరోసారి అవకాశం ఇవ్వాలన్న నిర్ణయంతో పార్టీ నాయకత్వం ఉందని చెబుతున్నారు. కొణతాల మాత్రం ఇప్పటికీ ఏ పార్టీతో సఖ్యతగా లేరు. ఎన్నికల సమీపంలో ఆయన నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. ఆయన టీడీపీలో చేరితే ఆయనకు లాభం ఎంత అనేది పక్కన పెడితే పార్టీకి మాత్రం కొంత హైప్ వస్తుందన్నది వాస్తవం. జనసేన కూడా పొత్తు ఉండటంతో గెలుపు గ్యారంటీ అని భావిస్తున్నారు. మరి చివరి వరకూ తన చేరికపైన నిర్ణయాన్ని కొణతాల రామకృష్ణ సాగదీస్తారా?

## పోలవరం నిర్వాసితులు నిరసన దీక్ష



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 14: గోకవరంలో నివానం ఉంటున్న పోలవరం ముంపు బాధ్యతలు గురువారము గంగాలమ్మ తల్లి గుడి వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు వల్ల నిర్వాసితులైన పూడి పల్లి గ్రామస్తులకు గృహ నిర్మాణాలు చేపట్టాలని, పోలవరం ముంపు బాధ్యుతులకు ప్యాకేజీ సక్రమంగా ఇవ్వాలని, ముంపు బాధ్యుతులైన 18 సంవత్సరాల యువతి, యువకులకు తక్షణమే నష్టపరిహారము చెల్లించడంతోపాటు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధ్యతలు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సౌకర్యాలు తక్షణమే మంజూరు చేయాలని, లేనియెడల తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వెంకటేశ్వరరావు మరియు గోకవరం టిడిపి నాయకులు పాలూరి బోసు బాబు, గూండా శివప్రసాద్, మంగరాతి రాము తదితరులు పాల్గొని వారి న్యాయపరమైన డిమాండ్ లకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## అంగన్ వాడి సెంటర్లకు తాళాల తెరిచిన పంచాయతీ కార్యదర్శి



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 14.: ప్రభుత్వ నిబంధన మేరకు గోకవరంలోని దాసరి వారి వీధిలో ఉన్న అంగన్ వాడి సెంటర్లు తాళాలను గోకవరం పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాస్ బద్దలు కొట్టి అంగన్ వాడి సెంటర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంఆదేశాల మేరకు గోకవరం ఎంపీడీవో కే పద్మజ్యోతి సూచనల మేరకు గోకవరం మండలంలో గల అంగన్ వాడి సెంటర్లు అన్నిటిని ఆయా పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వులు మేరకు గోకవరంలో గల 14 అంగన్వాడి సెంటర్లు తాళాలు బద్దలు కొట్టి ఆ సెంటర్లో గల అంగన్వాడి సామాగ్రిని నిత్యావసర వస్తువుల పంచాయతీ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రేపటినుండి గ్రామ వాలంటీర్లు గ్రామంలో రెవిన్యూ అధికారులు సహాయంతో అంగన్వాడీ సెంటర్లో యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శశికళ, గ్రామ పోలీసు నూర్జహాన్, పంచాయతీ బిల్ కలెక్టర్ అబ్రహం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1 నుంచి సురక్ష ఫేజ్ 2




తిరుపతి, డిసెంబర్ 14,: రాష్ట్రంలో జనవరి 1 నుంచి ఫేజ్ -2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతి మండలంలో గ్రామ సంచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అర్బన్ ప్రాంతంలో వచ్చే సరికి వారంలో ఒక వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జిల్లాలో సగం మండలాల్లో మంగళవారం, మిగిలిన సగం మండలాల్లో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అర్బన్ ప్రాంతాలో ప్రతి బుధవారం ఆరోగ్య సురక్ష కింద వైద్యం అందించనున్నారు, ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు మిగిలిన ప్రాంతాల వాళ్లకు కూడా సేవలు అందించాలని నిర్ణయించారు. స్కీనింగ్, మందులు , చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు అండగా నిలవనున్నార. డయాలసిస్ రోగులు వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్ అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్‌తో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చేయనున్నారు. మార్కాపురంలో కూడా పలాస తరహా వైద్యం అందించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా కడుతున్న మెడికల్ కాలేజీల్లో నెఫ్రాలజీ, యూరాలజీ సేవలు అందించాలని ఇప్పటికే అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

## పల్నాటి వీరుల ఉత్సవాల్లో ఫ్లెక్సీల రగడ



కారంపూడి... డిసెంబర్14.. .ప్రజా పాలన... ప్రతినిధి :పట్టణంలోని పల్నాటి వీరుల తిరణాల సందర్భంగా రాజకీయ పార్టీలు వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఇరు పార్టీల వారు వివాదాస్పదంగా వ్యాఖ్యలు చేసే ఫ్లెక్సీలను పోలీసుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యదర్శి కసన్య నాయక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్న పార్టీల ఫ్లెక్సీలను తొలగించారు. ఇరు పార్టీల వారు అక్కడకు చేరుకోవడంతో బాహిబాహికి దిగారు కొద్దిసేపు ఆ ప్రాంగణంలో యుద్ధ వాతావరణం నెలకొంది అప్రమత్తమైన పోలీసులు ఇరు పార్టీల వారిని చదరగొట్టారు.

## ప్రతి ఒక్కరూ ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్**



మచిలీపట్నం: డిసెంబర్ 14, ప్రజాపాలన :ఓటు హక్కు నక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ సూచించారు. గురువారం ఆమె స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవచ్చో అనే అంశంపై యువతి యువకులకు అవగాహన కోసం జేసీ చాంబర్ ఎదుట ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ, 18 ఏళ్ళ వయస్సు ని%శీ%డిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్ళు నిండగానే వారు ఓటరుగా నమోదు కాబడతరాన్నరు. ఓటు హక్కు పొందడం, వినియోగించుకోవడం పై అవగహన పెంచుకోవడంతో పాటు మిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా పలువురు విద్యార్థులకు వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వి.వి ప్యాట్ లు ఉంటాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని ఈవీఎంలపై నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారుఈ అవగాహన కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిప్యూటీ తాహిసిల్దార్ శ్యాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.


## గోకవరంలో అంగన్వాడీ వర్కర్స్ నిరసన దీక్ష



గోకవరం ప్రజా పాలన డిసెంబర్14గోకవరం తహసిల్దార్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద అంగన్వాడి వర్కర్లు గురువారం దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూ. తెలంగాణ కంటె అదనంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఐసి.డీఎస్ కి బడ్జెట్ పెంచాలని ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని హెల్పర్ల కు ప్రమోషన్పై నిబంధనలు రూపొందించాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని సర్వీస్ లో ఉండే చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమ ఇవ్వాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు, పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించాలని, ఎఫ్ ఆర్ఎస్ ను రద్దు చేయాలని 2017 టిఏ బిల్లులు ఇతర బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

























# సిక్కోలులో ఉద్దానం రోగుల కోసం ఆస్పత్రి

శ్రీకాకుళం, డిసెంబర్ 14,: శ్రీకాకుళం జిల్లాలోని ఉద్ధానం ప్రాంతం పేరెత్తుతేనే కిడ్నీ బాధితులు గుర్తుకొస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ లేనంతగా ఆ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో కిడ్నీ బాధితులు ఉండటమే ఇందుకు కారణం. కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా వేగంగా అడుగులు ముందుకు ప డు తున్నాయి. ఇన్నాళ్లుగా ఎదురుచూసిన బాధితులకు ఉప శమనం దొరికింది. కిడ్నీ బాధితుల కోసం శ్రీకాకుళం జిల్లా పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అత్యాధునిక హంగులతో కూడిన ఆసుపత్రితో పాటు రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ అందుబాటులోకి రానుంది. వీటి ని ర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.దశాబ్దాలుగా కిడ్నీవ్యాధుల వెతలు తీర్చేందుకు ఓ బృహత్తర ప్రయత్నం మొదలైంది. ఏళ్లకు ఏళ్లుగా అనేక అనారోగ్య సమస్యలతో సతమతం అయ్యే ఉద్దానం ప్రజలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఉద్దానం కిడ్నీ బాధితులకు ఒకపక్క సురక్షితమైన తాగునీటిని అందించడవే కాకుండా అత్యున్నత ప్రమాణాలతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను శ్రీకాకుళం జిల్లా పలాసలో ఏర్పాటు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.పాదయాత్ర సందర్భంగా ఉద్దానం ప్రాంతంలో పర్యటించిన వైఎస్ జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కిడ్నీ బాధితులకు రూ.10 వేలు ఫించన్‌తో ఆత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. మాట ఇచ్చిన ప్రకారవే అధికారం చేపట్టిన మూడు నెలల్లోపే సెప్టెంబర్ 6, 2019న ఉద్దానంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, రీసెర్చ్ సెంటర్ కు పునాదివేసారు సీఎం జగన్. నిర్మాణం పూర్తి చేసుకున్న భవనానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వోహన్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్ ప్రారంభమైంది. ఉద్దానం ప్రజలకు ఆధునిక వైద్యాన్నిఅందించనుంది. దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో సతమతం అవుతున్న ఉద్దానం ప్రజల ఆరోగ్యరక్ష సంకల్పం నెరవేరతోంది. ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాలచికిత్సలను అందించనున్నారు.అంతేకాదు వ్యాధి మూలాలను కనుగొనేందుకు పరిశోధనలు చేయడానికి వీలుగా అత్యంత అధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలను ప్రభుత్వం సవకూర్చింది. ఈ ఆసుపత్రి నిర్మాణం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఅఓఖీ), జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, టెక్నాలజీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఖీఎ లతో 2019లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం చేసుకుంది.సరైన వైద్యం అందక, చికిత్సల కోసం దూర దూరాలు ప్రయాణం చేయలేక, ఆర్థిక స్తోమత లేక ఉద్దానం వాసులు పడే నరకయాతనను చూసి చలించిపోయారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు. డా.వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్‌ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో, సుమారు 3.8 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, నాలుగు అంతస్తుల్లో, 200 పడకల సామర్థ్యంతో నిర్మించారు. ఇందులో 98 సాధారణ పడకలు, 102 ఎ అజ, పే రూమ్స్ పడకలు ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్ లో 10 జనరల్ బెడ్స్‌తో క్యాజువాలిటీ, ఆసుపత్రి స్టోర్, మెడికల్, సెంట్రల్ ల్యాబులు, మెకనైజ్డ్ లాండ్రీ ఉంటాయిఇక, మొదటి అంతస్తులో నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఉంటాయి. రెండో అంతస్తులో 44 బెడ్స్ కలిగి ఉన్న అధునాతన ఎఅజ, 44 జనరల్ బెడ్స్ తో నెఫ్రాలజీ వార్డ్, 13 బెడ్స్ తో పే రూమ్స్ ఉంటాయి. అలాగే, మూడో అంతస్తులో ఓటీ కాంప్లెక్స్, పోస్ట్ ఆపరేటివ్ ఎఅజ వార్డు (17 ఎఅజ బెడ్స్ తో), ప్రి ఆపరేటివ్ వార్డ్ (7 ఎఅజ బెడ్స్ తో), అ.ూా.ూా.ఆ, ఐసోలేషన్ యూనిట్ (8 ఎఅజ బెడ్స్ తో), బ్లడ్ బ్యాంక్ ఉన్నాయి. చివరగా నాలుగో అంతస్తులో 44 జనరల్ బెడ్స్‌తో యురాలజీ వార్డు, 13 బడ్స్‌తో పే రూమ్స్, రీసెర్చ్ ల్యాబ్స్, లెక్చర్ హాల్ ఉంటాయి.కిడ్నీ వ్యాధులకు అత్యవసర చికిత్సలు సహా అన్నీ అందించేలా అత్యాధునిక పరికరాలను ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. అు స్కాన్, డిజిటల్ ఎక్స్ రే మిషన్ 500ఎం, ఎక్స్‌రే మిషన్ 300ఎం, ఖఖఖ మోడ్ డయాలసిస్ మెషీన్, థిలియం లేజర్ ? 60 వాట్స్, యురో డైనమిక్ మిషన్, 30- వాట్ హోల్మియం లేజర్-యురాలజీ పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రిలోని డయాలసిస్ యూనిట్‌లో మొత్తంగా 40 బెడ్లు అందుబాటులో ఉన్నాయి. రోజూ నాలుగు షిఫ్టుల్లో రోజుకు 120 నుంచి 200 మందికి ఇక్కడ డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.పలాస పరిశోధనా కేంద్రం, ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు మొదలుకుని సాధారణ సిబ్బంది వరకూ అవసరమైన స్టాఫ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై 3న ఉత్తర్వులు జారీ చేసింది. 47 మంది స్టాఫ్ నర్సులు, 43 మంది సపోర్టింగ్ స్టాఫ్, 41 మంది సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టులు, వైద్యాధికారులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించింది. ఉద్దానంలో ఇప్పటివరకు 37 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. పదేళ్లకు పైగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారు ఇందులో 21% ఉన్నారు. వీరికి అత్యాధునిక చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు కాపాడగలం అంటున్నారు

## పొలంలో దొంగలు పడ్డారు..



కర్నూలు, డిసెంబర్ 14,: ఇటీవల టమాటా రేటు అమాంతం పెరిగిపోవడంతో అనేక చోట్ల టమాటా చోరీలకు పాల్పడ్డారు. రాత్రికి రాత్రి పొలాల్లో కోసి పెట్టిన టమాటాలు మాయం చేసేశారు. మార్కెట్‌కు తరలిస్తున్న టమాటా లోడు వాహనాలను సైతం ఎటాక్ చేసి దోచేశారు. ఇప్పుడు మిర్చి వంతు వచ్చింది. తాజాగా కర్నూలు జిల్లాలో మిర్చి దొంగలు రెచ్చిపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రాత్రికి రాత్రే మాయం చేసేశారు. చీడపీడలకే సగం పంట నాశనమవగా.. మిగిలిన సగం ఈ రకంగా దొంగలపాలవుతోందని మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కలుగట్ల గ్రామానికి చెందిన శ్రీను అనే రైతు మూడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని మిరప పంటను సాగుచేశాడు. కోతకు వచ్చిన పంటను కోసి కర్నూలు రోడ్డులోని గ్రాండ్ మహల్ వద్ద ఆరబెట్టాడు. అయితే, ప్రస్తుతం మార్కెట్‌లో మిరప అమ్మకాలకు మంచి రేటు పలుకుతుండటంతో మిరపపై దొంగల దృష్టి పడింది. రైతు శ్రీను ఆరబెట్టిన ఎండు మిర్చిపై కొంతమంది దొంగల కన్ను పడింది. అర్ధరాత్రి దోపిడీకి తెగబడ్డ దొంగలు సుమారు ఐదు క్వింటాల మిరప ను ఎత్తుకెళ్లిపోయారని లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. దొంగిలించిన మిర్చి విలువ సుమారు లక్ష ముప్పై వేల రూపాయలు ఉంటుందని తెలిపాడు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో రైతు శీను ఫిర్యాదు చేయగ అక్కడికి చేరుకున్న పోలీసులు సమీపంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించారు. రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చినట్లు, కాసేపటికి పరుగెత్తిన దృశ్యాలను గుర్తించారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులకోసం గాలింపు చేపట్టారు.

# నాడు-నేడుకు గ్రహణం

**బేతపూడి పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిన పనులు**

**జిల్లాలో 729 స్కూళ్లకు 45 శాతంతో సరి**

**సెకండ్ ఫేజ్‌లో రూ.254 కోట్లకు**

**రూ.114.89 కోట్లే మంజూరు**

**నిధుల విడుదలలో ప్రభుత్వం తాత్సారం**

**కిటికీలు, డోర్‌లు లేని గదులు**



భీమవరం రూరల్, డిసెంబరు 14 : ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. కేంద్రం విడుదల చేసే నిధులతో నాడు-నేడు పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్రం 60 శాతం నిధులు సమకూరిస్తే , రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం మంజూరు చేయాలి. జిల్లాలో రెండో విడత నాడు-నేడు అంటూ చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఆచరణలో తుస్సుమనిపించింది. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తోంది. మధ్యలోనే పనులు నిలిచిపోయే దుస్థితి కల్పించింది. జిల్లాలో నాడు-నేడు రెండో విడతలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. విద్యార్థులకు అవస్థలు తెచ్చిపెడుతున్నా యి .ప్రభుత్వం తొలుత కేటాయించిన సొమ్ములు విడుదల చేయకపోవడంతో పిట్టగోడలతోనే పాఠశాల భవనాలు దర్శనమి స్తున్నాయి. విద్యార్థులకు నిరుపయోగంగా మారాయి. జిల్లాలో నాడు-నేడు రెండో విడతలో 729 పాఠశాలలను ఎంపిక చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పథకాన్ని అమలులోకి తెచ్చారు. అందుకోసం రూ.254. 79 కోట్లు రూపాయలు కేటాయించారు. కేంద్రం నిధులు ఇస్తుందన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకొచ్చారు. అధికార పార్టీకి చెందిన నాయకులు పనుల చేపట్టారు. తీరా రోజులు, నెలలు గడచిపోతున్నాయి. ప్రభుత్వం అనుకున్న విధంగా నిధులు మంజూరు చేయడం లేదు. ఇప్పటివరకు రూ.114.89 కోటా మంజూరు చేశారు. మొత్తంపైన 45 శాతం పనులు పూర్తయ్యాయి.

**అసంపూర్తిగా పాఠశాలలు**

నాడు- నేడు పథకంలో భాగంగా పాఠశాలల్లో టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, కౌంపౌండ్ వాల్స్ తదితర పనులు చేయాలి.ప్రభుత్వ ఆదేశాలతో పనులు ప్రారంభించారు. తీరా సొమ్ములు నిలిపివేయడంతో మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. తొలుత అంచనా వేసిన విధంగా ఆరు గదులు ప్రారంభిస్తే బేస్‌మెంట్ అయ్యాక రెండింటిని నిర్మించాలంటూ ప్రభుత్వ ఆదేశాలు జారీచేయడంతో కొత్త సమస్యలు తెచ్చిపెట్టాయి. దీంతో బెస్‌మెంట్ సొమ్ము వృధా అయ్యాయి. మరోసారి అంతర్గత పనులకు మాత్రవే పరిమితం కావా లంటూ సూచించింది. ఇలా ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రాధాన్యాలు మారుస్తూ వచ్చింది. ఇది క్షేత్రస్థాయిలో గందరగోళానికి దారితీస్తోంది.చివరికి కిటికీలు లేక, గదులు పనులు అరకొరగా జరగడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

**పాఠశాలల విలీనంతో సమస్య**

ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసింది. దాంతో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అక్కడ అనుకున్నట్టుగా తరగతులు లేవు. నాడు-నేడులో అందు బాటులోకి వస్తాయని ఉపాధ్యాయులు ఆశించారు. నెలలు గడచిపోతున్నాయి. తరగతి గదులు అందుబాటులోకి రాలేదు. దాంతో విద్యార్థులను ఆరుబయటే చదివించే పరిస్థితి నెలకొంది. కేంద్రం ఇచ్చే నిధులను కూడా దారి మళ్లిస్తుండడంతో నాడు-నేడుకు గ్రహణం పట్టిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రెండో విడత **పనులు పూర్తయ్యే అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయి.**


భీమవరం మండలం బేతపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు నాడు-నేడు సెకండ్ ఫేజ్ కింద రూ.1 కోటి 7 లక్షలు రూపాయలు కేటాయించారు. సొమ్ము ఇచ్చింది మాత్రం రూ.35 లక్షలు మాత్రమే. దీనిలో రూ.3 లక్షలు వేరే స్కూల్‌కు పంపించాలని సూచించారు. దీంతో ఆ పాఠశాలకు కిటికీలు, గుమ్మాలు, మెస్, బాత్రూమ్, డోర్‌లు, నడకదారి లేకుండా పోయింది. విద్యార్థులకు నూతనంగా నిర్మించిన గదులుఉపయోగంలేకుండా పోయాయి.

## ఇంకా లెక్క తేలలే...



రాయ్ పూర్, డిసెంబర్ 14,: ఆ ఆఫీసంతా నోట్ల కట్టలే.. ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన కరెన్సీ బండల్స్.. 40 మంది సిబ్బంది 40 మిషన్స్‌తో లెక్కిస్తున్నా ఒడవడం లేదు. ఒడిషాలోని బాలంగిర్‌లో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన అక్రమ సంపాదనను ఆరురోజులుగా లెక్కిస్తూనే ఉన్నారు. ఒక రూమ్ నిండా అల్మరాల్లో బయటపడ్డ కరెన్సీ కట్టల్ని 40 మంది ఐటీ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది లెక్కిస్తున్నారు. దీనికోసం తెప్పించిన 40 నోట్ల లెక్కింపు యంత్రాలు సరిపోక.. కొత్తగా కౌంటింగ్ మెషిన్లను కొనుగోలు చేశారు. మొత్తం 200 బ్యాగులుంటే వాటిలో నిన్నటికి 175 బ్యాగుల్లో లెక్కింపు పూర్తయ్యింది. ఇప్పటివరకు ఐటీ అధికారులు సీజ్ చేసిన రొక్కం అక్షరాలా రూ. 300 కోట్లు.అటు.. ఒడిశా, కోల్‌కతా. జార్ఖండ్‌లో ఆరోరోజూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇవాళా రేపూ మరికొంతమంది అవినీతిమంతులు దొరుకుతారని తెలుస్తోంది. ఎంపీ సాహుకి చెందిన బల్‌దేవ్ డిస్టిలరీస్ గ్రూప్‌నకు చెందిన బల్‌దేవ్ సాహు ఇన్‌ఫ్రా కంపెనీలో ఈ నగదు బయటపడింది. అటు.. కాంగ్రెస్ ఎంపీ కరెన్సీ వార్త దేశవ్యాప్తంగా పొలిటికల్ కాక రేపుతోంది. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఫైనాన్సియల్ రైట్ హ్యాండ్ ఇతడే అంటూ ఫైర్ అవుతోంది బీజేపీ. రాహుల్‌గాంధీ స్పందించాల్సిందే అంటూ పట్టుబడుతున్నారు కమలనాథులు. పేద రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతల సంపద పెరిగిపోయిందని , ధీరజ్‌సాహు వ్యవహారం ఇందుకు నిదర్శనమన్నారు అమిత్‌షా. ధీరజ్‌సాహుకు మూడు సార్లు రాజ్యసభ సీటిచ్చి గౌరవించుకున్న కాంగ్రెస్ పార్టీ.. తాజా వ్యవహారంతో ఇరకాటంలో పడింది. అసలే రెండు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయి కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీని మరింత ఇబ్బంది పెడుతోంది ఎంపీ సాహు అంశం.

## ఏపీలో బాలికలపై పెరుగుతున్న అత్యాచార ఘటనలు



ఢిల్లీ: ఏపీలో బాలికలపై అత్యాచార ఘటనలు పెరుగుతున్నాయని పార్లమెంటు సాక్షిగా కేంద్రం వెల్లడించింది. 18 ఏళ్లలోపు బాలికలపై పెద్ద సంఖ్యలో అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయని తెలిపింది. గత కొన్నేళ్లుగా పెద్ద సంఖ్యలో 18 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. దేశంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు నేరాలు గురించి వైసీపీ ఎంపీలు అడగడంతో కేంద్రం ఈ వివరాలు వెల్లడించింది. దేశంలోనే 18 ఏళ్లలోపు బాలికలపై అత్యాచార కేసుల్లో రెండో స్థానంలో ఏపీ ఉంది. ఇతర రాష్ట్రాలతో కన్నా ఏపీలో అత్యధిక కేసులు నమోదే కాకుండా ప్రతి సంవత్సరం ఘటనలు, కేసులు పెరుగుతున్నాయి. 2020లో 18 ఏళ్ల ఉన్న బాలికలపై అత్యాచార కేసులు 577 నమోదు కాగా 2021 లో 614 కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఏపీలో భారీగా మాదకద్రవ్యాలు గంజాయి వినియోగం పెరిగిపోతుంది. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో ఎక్కువ వినియోగం తో పాటు ప్రతి సంవత్సరం మాదకద్రవ్యాలు వినియోగం ప్రత్యేకించి గంజాయి వినియోగం పెరుగుతుంది. లోక్‌సభ సాక్షిగా కేంద్ర హెూంశాఖ వివరాలు వెల్లడించింది. వైసీపీ ఎంపీ అడగడంతో కేంద్ర హెూంశాఖ ఈ వివరాలు వెల్లడించింది. 2020లో 1,06 ,042 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోగా 2021 లో 1,91,712 కేజీలు 2022 లో 1,69,201 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది.

## నాలుగున్నరేళ్లలో 40 ఏళ్ల ప్రగతి: మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గం 40 ఏళ్ల ప్రగతిని సాధించిందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 30 వ డివిజన్ 251 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జానారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. దేవీనగర్ లో విస్తృతంగా పర్యటించి.. 229 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన మంచితో పాటు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాసిన లేఖను వివరించారు. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని బుక్ లెట్ల ద్వారా తెలియజేశారు. ప్రతీ కుటుంబానికి కనీసం ఒకటి నుంచి 6, 7 వరకు సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూరడం సంతోషంగా ఉందని మల్లాది విష్ణు తెలిపారు. సచివాలయ పరిధిలో ఇప్పటివరకు రూ.4.40 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు వెల్లడించారు.




కనుకనే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలలో విశేష ఆదరణ లభిస్తోందని.. అది చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోతునారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లది అట్టర్ ఫ్లాప్ కాంబినేషన్ అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. 2014-19 మధ్య ఇచ్చిన మేనిఫెస్టో ఎక్కడుందో టీడీపీ-జనసేన నాయకులకు కూడా తెలియదని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల్లో 99.50 శాతం నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని చెప్పుకొచ్చారు. కనుకనే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ జగనన్నే మరలా తమ ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. అది చూసి ఓర్వలేక ఈ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ముప్పేట దాడి చేస్తున్నాయని మల్లాది విష్ణు మండిపడ్డారు. ధైర్యముంటే టీడీపీ హయాంలో సాధించిన ప్రగతి, అందించిన సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్తి చంద్రమౌళి, పవన్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణ రెడ్డి, వి.రమేష్, డి.దుర్గారావు, సామంతకూరి దుర్గారావు, ఎస్.రామకృష్ణ, మోహన్, తుంపాల వరప్రసాద్, భాషా, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశలు ఫలించేనా



విజయవాడ, డిసెంబర్ 14,: తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. అక్కడ ప్రభుత్వం మారింది. అక్కడ పాలనా, అక్కడి రాజకీయాలు భిన్నంగా మారిపోయాయి. ఇప్పుడు అందరి దృష్టి ఏపీపై పడింది. ఏపీలో ఎవరు గెలుస్తారన్న అంచనాలు ఎవరికి వారు వేసుకుంటున్నారు కానీ.. ఎవరూ ఊహించని విధంగా ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఓ ప్రయోగం చేయబోతోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వాలని అడగడం ప్రారభించారు. అదే సమయంలో తాము వస్తే ఏపీకి ప్రత్యేకహోదా ఖాయమని రాహుల్ గాంధీ గతంలోనే ప్రకటించారు. కానీ కాంగ్రెస్ రావాలంటే పార్టీని నడిపించేవారు కావాలి. అలాంటి నేత కొరత షర్మిల తీర్చే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో లభించిన విజయంతో కాంగ్రెస్ పార్టీకి దక్షిణాదిలో మరింత ఊపు వచ్చింది. బీజేపీ చేతిలో ఉన్న కర్ణాటక రాష్ట్రాన్ని పోగొట్టుకుంటే... అసాధ్యమనుకున్న విజయాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సాధించింది. ఇప్పుడు ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ మీద దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఎక్కడైతే పోగొట్టుకున్నారో అక్కడే వెదుక్కునే వెనులుబాటు వెతుక్కుంటూ షర్మిల రూపంలో వచ్చింది మరి. వైఎస్ కుమారుడు జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ మొత్తం ఆ పార్టీ వైపు మళ్లింది. ఇప్పుడు షర్మిల ద్వారా ఆ ఓటు బ్యాంక్ ను కాంగ్రెస్ వైపు రప్పించుకోవాలన్న ప్రణాళిక కాంగ్రెస్ అమలు చేస్తోందన్న అభఇప్రాయం వినిపిస్తోంది. వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన కేవీపీ రామచంద్రరావు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఆయన అంతర్గత సంభాషణల్లో షర్మిల ఏపీలో కాంగ్రెస్ సారధ్యం వహిస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు షర్మిల ఏపీలోపార్టీ బాధ్యతలు చేవడతారని చెబుతున్నారు. మాజీ ఎంపీ చింతామోహన్ కూడా అదే చెబుతున్నారు. అయితే షర్మిల ఇప్పటికీ కాంగ్రెస్ లో లేరు. అన్న జగన్మోహన్ రెడ్డితో విబేధాలు వచ్చాయో... లేక రాజకీయ వ్యూహమో కానీ షర్మిల తెలంగాణ రాజకీయాల్లో అదృష్టం పరీక్షించుకోవాలనుకున్నారు. మూడు వేల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేశారు. కానీ ప్రయోజనం లేకపోయింది. తెలంగాణ ప్రజలు ఓన్ చేసుకోలేకపోయారు. అందుకే వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీలో విలీనమవ్వాలనుకున్నారు. కానీ ఆమె చేరిక బీఆర్ఎస్ కు ఆయుధం ఇచ్చినట్లుగా అవుతుందని చెప్పి రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని అంటారు. అందుకే రేవంత్ పై షర్మిల విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ రాజకీయం అంతా రేవంత్ చుట్టే తిరుగుతోంది. అంటే షర్మిలకు తెలంగాణ రాజకీయాల్లోకి నో ఎంట్రీ అన్నమాటే. షర్మిల రాజకీయ భవిష్యత్ ను సీరియస్ గా తీసుకుంటే ఆమె కాంగ్రెస్ పార్టీలో విలీనమయి.. ఏపీ లో రాజకీయం చేయడం ఒక్కటే మార్గం. రేవంత్ రెడ్డి కూడా గతంలో అదే చెప్పారు. షర్మిలను విలీనం చేసుకోవచ్చు కానీ.. ఆమె తన సొంత రాష్ట్రంలో రాజకీయం చేయాలని తాము కూడా సపోర్ట్ చేస్తామని ప్రకటించారు. షర్మిల సొంత రాష్ట్రం అంటే ఏపీనే. ఎలా చూసినా ఇప్పుడు షర్మిల ముందు ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ ఏపీ రాజకీయాల్లో అడుగు పెట్టడమే. ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటే.. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కొంత మేరకు వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి సరైన నేత లేకపోవడం వల్లనే క్యాడర్ అంతా జగన్మోహన్ రెడ్డిపార్టీ వైసీపీతో వెళ్లిపోయారు. రాష్ట్ర విభజన వల్లనే ఏపీలో కాంగ్రెస్ చతికిలపడిందని కొంత మంది చెబుతారు.. కానీ జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టుకోవడం వల్లనే కాంగ్రెస్ భూస్థాపితమయిందనేది నిజమని భావిస్తారు. ఇప్పుడు వైఎస్ వారసురాలే మళ్లీ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించాడానికి వస్తే.. కాంగ్రెస్ క్యాడర్ వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాలపై స్పష్టమైన అవగాహనతో ఉన్న హైకమాండ్ షర్మిలతో ఇప్పటికే చర్చించిందని అంటున్నారు. . షర్మిలను ఏపీ పీసీసీ చీఫ్ ను చేసి ప్రత్యేక హోదా నినాదంతో ప్రచారం చేద్దామని.. అప్పుడు కాంగ్రెస్ వర్గాలన్నీ వెనక్కి వస్తాయని రూట్ మ్యాప్ రెడీ చేసుకున్నారంటున్నారు. షర్మిలకు రాజకీయంగా బలం అందించడానికి కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపుతామని కూడా హామీ ఇచ్చారంటున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో తాను షర్మిలకు పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ అయితే ఇప్పటికిప్పుడు అద్భుతాలే జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ కూడా అనుకునే అవకాశం లేదు. కానీ కాంగ్రెస్ బలపడుతుంది. అధికారంలోకి రాకపోవచ్చు కానీ.. పూర్వ వైభవం దిశగా మొదటి అడుగు పడుతుంది. అది జగన్మోహన్ రెడ్డికి సంకటంగా మారుతుందన్న అభిప్రాయం ఉంది. ఈ సారి ఎన్నికల్లో భారీగా మార్పులు చేర్పులతో ప్రయోగాలు చేస్తున్నారు. ఆదరణ దక్కని నేతలంతా కాంగ్రెస్ లో చేరే అవకాశాలు ఉన్నాయని కూడా భావిస్తున్నారు. ఏపీకి ప్రత్యేకహోదా నినాదంతో కాంగ్రెస్ .. షర్మిల నాయకత్వంలో ఏపీలో అడుగు పెడితే రాజకీయాల్లో కీలక మార్పులు చే?కుంటున్నాయి. రాజకీయాల్లో పోయిన చోటే వెదుక్కుంటున్నట్లుగా కాంగ్రెస్ పార్టీకి అవకాశం లభిస్తుంది. మరి షర్మిల రెడీ అవుతారా అన్నదానిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు.వైపు జగన్, షర్మిల మధ్య రాజీ కుదిరిందని.. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి రాకపోచ్చని మరో ప్రచారం కూడా జరుగుతోంది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్, షర్మిలలతో మాట్లాడి వారి మధ్య ఉన్న ఆస్తుల పంచాయతీని సెటిల్ చేశారని అంటున్నారు. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి వస్తే వైసీపీకి నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో.. వివాదాన్ని పరిష్కరించుకునేందుకు జగన్ అంగీకరించారని అంటున్నారు. ఇదే నిజం అయితే షర్మిల ఏపీ రాజకీయాల్లోకి రారు. జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలే అవుతుంది.

# భద్రతా వైఫల్యాలుఎందుకు..



న్యూఢిల్లీ, డిసెంబర్14,: లోక్‌సభ లోపలకి ఇద్దరు ఆగంతకులు చొరబడడం.. వారిని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. అయితే పార్లమెంట్‌కే భద్రత లేకపోవడంపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. వరల్డ్‌కప్ ఫైనల్‌లోనూ ఇలానే సెక్యూరిటీ బ్రీచ్ జరిగిందని గుర్తు చేస్తున్నారు. బిల్డప్ ఇచ్చుకోవడం తప్పు కాదు.. నిజానికి బిల్డప్‌లు ఇచ్చి ఎవరిని వారు ఎలివేట్ చేసుకోవాలి. అయితే బిల్డప్‌లు ఎక్కువ బిజినెస్ తక్కువ ఉంటే మాత్రం అందరూ నవ్వుతారు. ఎగతాళి చేస్తారు. విమర్శలు గుప్పిస్తారు. ఫైర్ అవుతారు. దేశ భద్రతాకు సంబంధించిన విషయంలో జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే ఎంతటివారినైనా సామాన్యులు ఏకిపారేస్తారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంట్ భవనంపై దాడి అంటే యావత్ దేశంపై దాడి జరిగినట్లే. అక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించడమంటే దేశం ప్రజల భద్రత పట్ల అలసత్వం వహించినట్లే అంటున్నారు నెటిజన్లు. లోక్‌సభ లోపల ఇద్దరు.. పార్లమెంట్ ఆవరణలో మరో ఇద్దరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ లోపల స్మోక్ స్టిక్‌లు పట్టుకొని కర్ణాటకు చెందిన మనోరంజన్, సాగర్ శర్మ హల్‌చల్ చేయడం తీవ్ర చర్చనీయాంశమవగా.. పార్లమెంట్ సెక్యూరిటీని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు. నవంబర్ 19న జరిగిన వరల్డ్‌కప్ ఫైనల్లోనూ సెక్యూరిటీ ఉల్లంఘన జరగడం బీసీసీఐ పరువు పోయేలా చేసింది. ప్రధాని మోదీ కూడా వచ్చిన ఈ మ్యాచ్‌లో భద్రతా లోపం ఉందన్న విమర్శలు వినిపించాయి. మ్యాచ్ జరుగుతుంటే ఓ వ్యక్తి స్టేడియంలోకి దూసుకురావడం కలకలం రేపింది. 13.3 ఓవర్లలో ఇండియా 93/3 వద్ద బ్యాటింగ్ చేస్తోంది. క్రీజులో కోహ్లీ, రాహుల్ ఉన్నారు. సడన్‌గా ఓ వ్యక్తి గ్రౌండ్‌లోకి దూసుకొచ్చాడు. వైట్ టీ షర్ట్‌తో పాటు ఓ ఫ్లాగ్ పట్టుకొని గ్రౌండ్‌లోకి వచ్చాడు. వచ్చి రావడమే కోహ్లీ దగ్గరకు వెళ్లాడు. ఏం జరుగుతుందో ఎవరికి అర్థంకాలేదు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది గ్రౌండ్‌లోకి వచ్చినా ఆ సంబంధిత వ్యక్తి మాత్రం కోహ్లీ భుజంపై చేయి వేశాడు. ఈ లోపే సిబ్బంది వచ్చి అతడిని పట్టుకుపోయారు. దుండుగుడు ఇలా సడన్ ఎంట్రీ ఇవ్వడంతో మ్యాచ్ కొద్ది సేపు ఆగింది. కాసేపటికి రెజ్యూమ్ అయ్యింది.

# చెమటోడుస్తున్న కోమటిరెడ్డి




నెల్లూరు, డిసెంబర్ 14, : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఈసారి విజయం అత్యంత కీలకంగా మారింది. వైసీపీని వదిలి, జగన్ ని ఎదిరించి ఆయన బయటకొచ్చారు, టీడీపీలో చేరి సైకిల్ గుర్తుపై పోటీ చేయబోతున్నారు. ఇన్నాళ్లూ జగన్ ని చూసి కోటంరెడ్డికి ఓట్లు వేశారా, లేక కోటంరెడ్డి సొంత బలం, బలగం జగన్ కి అండగా నిలబడిందా అనే విషయం ఈ ఎన్నికలతో తేలిపోతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి.. ఈసారి హ్యాట్రిక్ కోసం ఎదురు చూస్తున్నారు. వైసీపీలో ఉంటే ఆయన విజయం నల్లేరుపై నడక అని చెప్పుకోవాలి, కానీ ఈసారి ఆయన టీడీపీ టికెట్ పై పోటీ చేస్తుండటంతో మొగ్గు ఎటువైపో ఊహించలేని పరిస్థితి. అధికార పార్టీలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కూడా కోటంరెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటారనే ఇమేజ్ ఉంది. దానికి అనుగుణంగానే ఆయన పార్టీ మారినా కూడా ప్రజలతోనే ఉంటున్నారు. ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సారి అన్నదమ్ములిద్దరూ రూరల్ లో టీడీపీజెండా ఎగరేయాలనుకుంటున్నారు. ఇప్పుడు కోటంరెడ్డి బ్రదర్స్ కి కుటుంబం కూడా తోడయింది. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి, వారి కుమార్తెలిద్దరూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం, కొత్తవెల్లంటి గ్రామంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భార్య కోటంరెడ్డి సుజిత, కుమార్తెలు లక్ష్మీ హైందవి, సాయి వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. గతంలో వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముందే కోటంరెడ్డి తన నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లేవారు. ఆయన ప్రజా బాట అప్పట్లో బాగా ఫేమస్. ఆ కార్యక్రమం చూసే.. సీఎం జగన్ గడప గడపకు అనే కార్యక్రమాన్ని రూపొందించారని అంటారు. టీడీపీలోకి వచ్చిన తర్వాత కూడా కోటంరెడ్డి ప్రతి ఇంటికీ వెళ్తున్నారు. గత నెల 25న ఆయన.. ఒక్కడినే ఒంటరిగా అనే కార్యక్రమం చేపట్టారు. 33 రోజులపాటు లక్ష మందితో ఒంటరిగా తాను సమావేశం అవుతానని, ప్రతి ఒక్కరినీ పలకరిస్తానని, వారి కష్టసుఖాలు తెలుసుకుంటానని చెప్పారు కోటంరెడ్డి. తుఫాన్ వల్ల కాస్త గ్యాప్ వచ్చినా.. ఇప్పుడు తిరిగి ఆ కార్యక్రమం మొదలు పెట్టారు. ఆయనతో కాకుండా విడిగా కుటుంబ సభ్యులు కూడా ఇంటింకటికీ వెళ్తున్నారు. టీడీపీ కరపత్రాలను పంచుతూ శ్రీధర్ రెడ్డికి అండగా నిలవాలని ప్రజల్ని కోరుతున్నారు. నెల్లూరు రూరల్ లో ఈసారి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైసీపీ తరపున పోటీ చేస్తారని అంటున్నారు. ఆయన్ను సీఎం జగన్ ఇన్ చార్జ్ గా కూడా నియమించారు. ఆదాల కూడా రూరల్ లో పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన ఆర్థికంగా బలమైన నేత కావడంతో కోటంరెడ్డి గెలుపు ఈసారి అంత ఈజీకాదేమోనని కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటే మాత్రం రూరల్ లో కోటంరెడ్డి గెలుపు సునాయాసంగా మారుతుంది. ఆదాల ప్రత్యర్థి అని ముందుగానే తేలిపోవడంతో కోటంరెడ్డి కూడా ఈ ఎన్నికలను అంత ఈజీగా తీసుకునేలా లేరు. ఇప్పటినుంచే ఆయన ఓ ప్లాన్ ప్రకారం రూరల్ లో ప్రతి గడప టచ్ చేస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్తున్నారు.

# జనసేనలోకి కేశినేని చిన్ని



విజయవాడ, డిసెంబర్ 14,: 2014, 2019 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి కేశినేని నాని టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. రెండోసారి గెలిచిన తర్వాత కేశినేని నాని వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. కేశినేని చిన్ని జనసేనలో చేరినున్నారా? టిడిపిలో ఛాన్స్ లేదని భావిస్తున్నారా? అందుకే పక్క చూపులు చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పవన్ తో భేటీ కావడం అనుమానాలు ప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీలో చిన్ని యాక్టివ్ గా ఉండేవారు. ఒకానొక దశలో ఆయన విజయవాడ ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. అటు లోకేష్ తో సైతం సన్నిహితంగా మెలిగే వారు. దీంతో విజయవాడ పార్లమెంటు స్థానం చిన్నిదేనని కామెంట్స్ వినిపించాయి. అటువంటి నాయకుడు పవన్ తో సమావేశం కావడం రకరకాల చర్చకు కారణం అవుతుంది. 2014, 2019 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి కేశినేని నాని టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. రెండోసారి గెలిచిన తర్వాత కేశినేని నాని వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. స్థానిక టిడిపి నాయకులతో ఆయనకు పొసగడం లేదు. దీంతో ఇక్కడ అభ్యర్థిని మార్చుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీనిపై ఎంపీ కేశినేని నాని సైతం స్పందించిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయవాడ రాజకీయాలు హీట్ ఎక్కాయి. కేశినేని నాని పార్టీ నుంచి బయటకు వెళతారని టాక్ నడిచింది. లోకేష్ పాదయాత్రకు హాజరుకాని నాని.. చంద్రబాబు కార్యక్రమాలలో మాత్రం పాల్గొనేవారు. చంద్రబాబు అరెస్టు తరువాత విజయవాడ టిడిపిలో రాజకీయాలు గాడిన పడ్డాయి. తిరిగి ఎంపి కేశినేని నాని యాక్టివ్ అయ్యారు. ఇటువంటి తరుణంలో కేశినేని చిన్ని పవన్ కళ్యాణ్ ను కలవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆయన టిడిపి నేత హోదాలోనే పవన్ ను కలిసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయవాడ రాజకీయాల్లో టిడిపి విషయంలో చిన్నికి ఛాన్స్ లేదు. కేశినేని నాని తిరిగి యాక్టివ్ కావడంతో.. ఆయనకు మూడోసారి ఎంపీ సీటు దక్కడం ఖాయం. దీంతో చిన్ని పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. జనసేనలో చేరితే ఎలా ఉంటుందోనని ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తన మనసులో ఉన్న మాటను పవన్ కళ్యాణ్ కు చెప్పేందుకే చిన్ని కలిశారని టాక్ నడుస్తోంది. ఈ విషయంలో చంద్రబాబు సలహా ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. టిడిపి జనసేన మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలోదించాలని రెండు పార్టీలు భావిస్తున్నాయి. ఇంకా సీట్ల సర్దుబాటు కొలిక్కి రాకున్నా.. జనసేనకు లభించే సీట్లలో మాత్రం గెలుపు గుర్రాలకి టిక్కెట్లు ఇవ్వాలని పవన్ భావిస్తున్నారు. 2014లో టిడిపిలోకి రావాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ భావించారు. ఆయన పవన్ కు సన్నిహితుడు. దీంతో ఆయన చంద్రబాబుకు సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కానీ చంద్రబాబు మాత్రం వ్యూహాత్మకంగా కామినేని శ్రీనివాస్ ను బిజెపిలో చేర్పించారు. పొత్తులో భాగంగా బిజెపికి కామినేని ఆశిస్తున్న నియోజకవర్గాన్ని విడిచిపెట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిని చేశారు. ఇప్పుడు అదే ఫార్ములాను కొనసాగించేందుకే చంద్రబాబు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. బలమైన నేతలుగా ఉండి టిడిపిలో చోటు దక్కని వారికి జనసేనలోకి పంపించి టికెట్లు కేటాయిస్తారని టాక్ నడుస్తోంది. అయితే తాను పవన్ ను మర్యాదపూర్వకంగా కలిశానని.. అందులో ఎటువంటి రాజకీయం లేదని చిన్ని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సంక్రాంతి తర్వాతే క్వాష్ తీర్పు



విజయవాడ, డిసెంబర్ 14,: చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇప్పట్లో వచ్చేటట్టు కనిపించడం లేదు. మిగతా కేసుల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పులే దీనిని తెలియజేస్తున్నాయి. అవినీతి కేసుల్లో చంద్రబాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 52 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబుకు.. సుదీర్ఘ విరామం తర్వాత బెయిల్ లభించింది. అయితే తన కేసుల విషయంలో నిబంధనలు పాటించలేదని.. గవర్నర్ అనుమతి తీసుకోలేదని.. అందుకే ఆ కేసులను కొట్టి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. తీర్పు రిజర్వ్ అయింది. కానీ ఇంతవరకు తీర్పు ఎల్లడించ లేదు. అటు మిగతా కేసుల విచారణను సైతం అత్యున్నత న్యాయస్థానం వాయిదా వేస్తోంది. తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన చంద్రబాబు పిటిషన్ పై విచారణ కూడా జనవరి 19కి వాయిదా పడింది. అప్పటికి క్వాష్ పిటిషన్ పై తీర్పు రాకుంటే.. ఈ కేసుల విచారణ వాయిదా పడే అవకాశం ఉంది. అయితే ఈ లెక్కన సంక్రాంతి తర్వాతే అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పై తీర్పు ఎల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా ఫైబర్ నెట్ కేసులు చంద్రబాబు దాఖలు చేసుకున్నా బెయిల్ పిటిషన్ పై విచారణ జరిగింది. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన చంద్రబాబు కోర్టు ఆదేశాలను పాటించడం లేదని ఏసీబీ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చంద్రబాబు తరుపు లాయర్ సిద్ధార్థ లూథ్ర బలమైన వాదనలు వినిపించారు. అంశాలను బయట పెట్టినవిషయాన్నిగుర్తు చేశారు.

## కన్నమదాసు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారంపూడి... డిసెంబర్14 ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో కన్నమ్మ దాసు మేడ వద్ద కన్నమ్మ దాసు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సినిమాస్కోప్

## ఫైనల్ గా తన "వ్యూహం" కికొత్త డేట్ వెతుక్కున్న వర్మ!

మన టాలీవుడ్ సంచలనాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన రీసెంట్ చిత్రాల్లో పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్న చిత్రాలే అధికంగా కనిపిస్తున్నాయి. మరి అలా చేసిన ఓ సరికొత్త చిత్రమే "వ్యూహం". టీజర్ ట్రైలర్ లతో వర్మ సినిమాకి మొదటి నుంచి మంచి బజ్ ని సెట్ చేసుకున్నాడు.కానీ ఈ సినిమా మాత్రం అనుకున్న టైం కి రిలీజ్ కాలేదు. గత నవంబర్ లోనే సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా సినిమా సెన్సార్ సహా ఇతర కారణాలు రీత్యా అయితే రిలీజ్ ఆగిపోయింది. తర్వాత ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనేది కూడా క్లారిటీ లేదు.కానీ ఫైనల్ గా అయితే వర్మ తన వ్యూహం రిలీజ్ పై మళ్ళీ అప్డేట్ అందించాడు. ఈ చిత్రాన్ని తాను రెండు భాగాలుగా ప్లాన్ చేస్తుండగా మొదటి భాగం వ్యూహం ని ఈ డిసెంబర్ 29న అలాగే పార్ట్ 2 "శపథం" ని 2025 జనవరి 25న రిలీజ్ చేస్తున్నట్టుగా అది కూడా థియేటర్స్ లో అని కన్ఫర్మ్ చేసాడు. మరి ఈసారి అయినా సినిమా రిలీజ్ అవుతుందో లేదో చూడాలి.

## సైంధవ్ కి ఆ కథతో పోలిక?



విక్టరీ వెంకటేష్ హీరోగా వస్తోన్న 75వ చిత్రం సైంధవ్. కంప్లీట్ యాక్షన్ బేస్డ్ అండ్ ఫ్యామిలీ ఎమోషన్స్ తో ఈ చిత్రాన్ని దర్శకుడు శైలేష్ కొలను సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ ఈ మూవీలో వెంకటేష్ కి జోడీగా నటించారు. వెంకీ కెరియర్ లో భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమాని తెరకెక్కిస్తూ ఉన్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకి ఈ చిత్రాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.తెలుగమ్మాయి డ్యాషింగ్ ఫోజులు వైరల్ ఈ మధ్యకాలంలో విక్టరీ వెంకటేష్ ఏడాదికి ఒక సినిమానే చేస్తున్న కూడా చాలా సెలక్టివ్ కథలని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారు. వాటితో సక్సెస్ కూడా అందుకుంటున్నారు. గురు, నారప్ప, దృశ్యం, ఎఫ్2, ఎఫ్3 సినిమాలు విక్టరీ వెంకటేష్ కి వరుస సక్సెస్ లు ఇచ్చాయి. వీటి తర్వాత కాస్తా బడ్జెట్, స్పానింగ్ పెంచి సైంధవ్ మూవీ చేస్తున్నారు. దీని మీద ఎక్స్ పెక్టేషన్స్ కూడా అందుకు తగ్గట్లుగానే ఉన్నాయి. అయితే ఈ మూవీ స్టోరీపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో వెంకటేష్ కూతురు అరుదైన వ్యాధితో బాధపడుతుందంట. దానికోసం 15 కోట్లు విలువ చేసే ఇంజక్షన్ అవసరం ఉంటుంది. ఆ ఇంజక్షన్ విలన్ కి కూడా కావాల్సి ఉంటుంది. దానికోసం ఇద్దరి మధ్య పోరాటం జరుగుతుందంట.

## అక్కడ "సలార్" ఈ వెర్షన్ రిలీజ్ రద్దు.!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన మాసివ్ యాక్షన్ డ్రామా "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి జస్ట్ మరికొన్ని రోజుల్లోనే సినిమా రిలీజ్ రాబోతుండగా ఈ సినిమా యూఎస్ లో కూడా భారీ ఎత్తున రిలీజ్ కి లాక్ అయ్యినట్టు కన్ఫర్మ్ అయ్యింది. అయితే యూఎస్ లోనే ఈ సినిమా ఐమాక్స్ వెర్షన్ లో కూడా చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నట్టుగా యూఎస్ డిస్ట్రిబ్యూటర్స్ తెలిపారు. కానీ ఇప్పుడు షాకింగ్ గా సలార్ ఐమాక్స్ వెర్షన్ లో రిలీజ్ చేయడం లేదని తెలిపారు. కేవలం ఎక్స్ డి మరియు పి ఎల్ ఎఫ్ ఫార్మాట్స్ మాత్రమే రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు. మరి ఇది మాత్రం ప్రభాస్ ఫాన్స్ కి ఒక డిజప్పాయింటింగ్ న్యూస్ అని చెప్పాలి. లాస్ట్ మినిట్ లో మరింత డిజప్పాయింట్ కాకూడదు అనే తాము ముందే చెప్తున్నట్టుగా డిస్ట్రిబ్యూషన్ సంస్థ వెల్లడి చేశారు.






## కాంతార ప్రీక్వెల్ పై పాయల్ రిక్వెస్ట్

టాకీస్ : పాయల్ రాజ్‌పుత్.. ఇటీవలే విడుదలైన మంగళవారం సినిమాలో తన యాక్టింగ్‌తో మంచి మార్కులు కొట్టేసింది ఈ బ్యూటీ. చాలా కాలం తర్వాత మంచి బ్రేక్ అందుకున్న పాయల్.. తనకు కాంతార ప్రీక్వెల్‌లో నటించాలని ఉందంటూ మనసులో మాట చెప్పేసింది. కాంతార చాప్టర్ 1 కోసం ఆడిషన్‌లు జరుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకున్నానని.. ఈ గౌరవప్రదమైన ప్రాజెక్ట్‌లో నటించడానికి ఆసక్తిగా ఉన్నానని ఓ పోస్ట్ చేసింది. కాగా పాయల్ రాజ్‌పుత్ విజ్ఞప్తిపై కాంతార టీం స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వస్తోన్న కాంతార ప్రీక్వెల్ ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ పనులు త్వరలోనే షురూ కానున్నాయట. కాంతారలో సప్తమి గౌడ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. కిశోర్, అచ్యుత్ కుమార్, నవీన్ డీ పడ్లి, ప్రమోద్ శెట్టి కీలక పాత్రలు పోషించారు.


## నవ్వుకున్నాను



### తన డీప్ పేక్ వైరల్ పై అలియాభట్


టాకీస్ : డీప్ ఫేక్ పై నటి అలియాభట్ విభిన్నంగా స్పందించింది. ఎక్కడ మంచి ఉంటుందో అక్కడే చెడు కూడా ఉంటుందని వ్యాఖ్యానించింది. సమస్యల వల్ల బాధ పడకూడదని..పరిష్కారాన్ని వెతకాలని సూచించింది. రీసెంట్ గా అలియాభట్ కూడా డీప్ ఫేక్ భారిన పడిన సంగతి తెలిసిందే. దీనిపై ఆలియాభట్ ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఏఐ టెక్నాలజీ వల్ల ఉపయోగం ఉంది. కొన్ని రంగాలకు ఈ టెక్నాలజీ చాలా ఉపయోగపడుతుంది. సాంకేతిక అభివృద్ధిలో ఇది కూడా ఒక భాగం. కొత్త కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలి. అయితే, అది దుర్వినియోగం అవుతున్న మాట వాస్తవం. అందుకని ఆ టెక్నాలజీనే తప్పు పట్టకూడదు. డీప్ ఫేక్ బారిన పడకుండా కొత్త చట్టాలను కూడా తేవాలి. నా వీడియో చూశాను. వాళ్ల ఆల్పానందాన్ని చూసి నవ్వుకున్నాను. అంటూ నవ్వుతూ స్పందించింది అలియా.

## రాక్షస రాజు వచ్చేశాడు.. పవర్ఫుల్ లుక్



టాలీవుడ్ కథానాయకుడు రానా దగ్గుబాటి..హీరోగా కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే ఫుల్ బిజీ గా గడుపుతున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్ విషయంలో సెలెక్టివ్ గా దూసుకెళ్తున్నారు.ఇటీవలే రానా నాయుడు వెబ్ సిరీస్ తో సందడి చేసిన రానా కొత్త సినిమా అనౌన్స్ మెంట్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే ఫ్యాన్స్ చేస్తున్న సమయం రానే వచ్చింది. తన కొత్త సినిమాను ప్రకటించారు. తనకు నేనే రాజు నేనే మంత్రి వంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన దర్శకుడు తేజతో మరోసారి చేతులు కలుపుతున్నట్లు ప్రకటించారు. ఒక మాసివ్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు.అందులో రానా గన్ పట్టుకుని వైల్డ్ లుక్ లో కనిపిస్తున్నారు. సినిమా పేరు రాక్షస రాజాగా తెలిపారు.ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. అయితే ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కాబోతుందని సినీ వర్గాల్లో లో టాక్ వినిపిస్తోంది. కథ పెద్దదని అందుకే రెండు పార్టులుగా రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే రానా తో సినిమా తీయనున్నట్లు దర్శకుడు తేజా చాలా రోజుల క్రితమే ప్రకటించారు. దగ్గుబాటి అభిరామ్ హీరోగా తెరకెక్కిన అహింస సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తెలిపారు. కానీ ఆ తర్వాత ఎ లాంటి అప్డేట్ రాకపోగా.. తాజాగా సంగీత దర్శకుడు సంతోశ్ నా రాయణ్ ను తేజ కలిసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఫ్యాన్స్ కాస్త ఆ నందంగా వ్యక్తం చేయగా.. ఇప్పుడు సినిమాను అధికార ప్రకటన విడుదలైంది. చివరగా వి రా టపర్వం చిత్రంతో అ లరించారు. ఆ తర్వాత ఒక్క సినిమాలో కూడా నటించలేదు. మధ్యలో హిరణ్యకశ్యప ప్రకటించి త్రివిక్రమ్ కథ, మాటలు అందిస్తున్నట్టు వెల్లడించారు. కానీ ఈ విషయంపై అప్పుడు పెద్ద వివాదమే జరిగింది. డైరెక్టర్ గుణశేఖర్ ఈ ప్రాజెక్ట్ పై చాలా ఏళ్లుగా వర్క్ చేస్తుండగా.. త్రివిక్రమ్ ట్రాక్‌లోకి రావడం పెద్ద దుమారం రేపింది. దీంతో అంతా సైలెంట్ అయిపోయారు. మరోవైపు, ఇప్పుడు తేజతో మూవీ కాకుండా రానా త్వరలో మరో సినిమా చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. పవన్ సాధినేనితో రానా ఓ సినిమా తీయనున్నారని అంటున్నారు.

## మలైకాతో పెళ్లిపై అర్జున్ కపూర్ ఏమన్నారంటే



కాఫీ విత్ కరణ్ సీజన్ 8 మిశ్రమ స్పందనలతో ముందుకు సాగుతోంది. కానీ కరణ్ జోహార్ తనకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. తాజా ఎపిసోడ్‌లో మలైకా స్నేమితుడు కపూర్ బోయ్ ని కరణ్ టార్గెట్ చేయడం చర్చకు వచ్చింది. అయితే అర్జున్ కపూర్ తన చిరకాల స్నేహితురాలు మలైకా అరోరాతో తన సంబంధం గురించి షోలో ఎంతో నిజాయితీగా చెప్పాడు. హోస్ట్ కరణ్ జోహార్ ఒక ప్రశ్న అడిగారు. మలైకాతో తన అనుబంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. త్వరలోనే ఎప్పుడైనా పెళ్లికి ఆస్కారం ఉందా? అన్నది అతడి ప్రశ్న.''నేను ఈ సమయంలో అనుకుంటున్నది.. నేను నిజాయితీగా ఉండటాన్ని ఎంతగానో ఇష్టపడతాను. ఇది నా జీవితంలో భాగమని భావిస్తున్నాను. ప్రస్తుతం నేను దానిని ఎలా తీసుకోవాలో ఆలోచిస్తున్నాను" అని అర్జున్ చెప్పాడు. అయితే ఆమె(మలైకా) లేకుండా ఇక్కడ కూర్చుని భవిష్యత్తు గురించి మాట్లాడటం అన్యాయమని భావిస్తున్నాను. ఇది అత్యంత గౌరవప్రదమైన విషయం.. ఆ దశకు చేరుకోగానే కలిసి మాట్లాడుకుంటాం. నేను ఎక్కడ ఉన్నా చాలా సంతోషంగా ఉన్నాను. ఈ సౌకర్యవంతమైన సంతోషకరమైన ప్రదేశంలో జీవించి ఉన్నామనేది వాస్తవం అని అన్నారు. నేను ప్రస్తుతం దేని గురించి ప్రత్యేకంగా మాట్లాడదలచుకోలేదు.. ఎందుకంటే దాని గురించి ఒంటరిగా మాట్లాడటం మా అనుబంధానికి అన్యాయమని నేను భావిస్తున్నాను! అని కూడా అర్జున్ కపూర్ అన్నారు.ఐదు సంవత్సరాల పాటు ఒకరితో ఒకరు డేటింగ్ చేసిన తర్వాత బ్రేకప్ అయిందని పుకార్లు వ్యాపించాయి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.